ప్రజాశక్తి

బుధవారం 31 డిసెంబర్ 2025 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా

ఎరువుల దుకాణాలలో తనిఖీలు చేస్తున్న అధికారులు

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

ప్రజాశక్తి - తిరువూరు : వ్యవసాయ శాఖ, టాస్క్‌ఫోర్స్, పోలీస్ అధికారులు మంగళవారం సంయుక్తంగా నిర్వహించిన దాడులలో పలు ఎరువుల షాపులను సీజ్ చేసి డీలర్లకు షోకాజు నోటీస్‌లు జారీ చేసినట్లు మండల వ్యవసాయ అధికారిణి పద్మ తెలిపారు. నిబంధనల ప్రకారం వచ్చిన ఎరువులను స్టాక్ రిజిస్టర్‌లో సక్రమంగా నమోదు చేయకపోవడం తోపాటు పలు అవకతవకలను టాస్క్‌ఫోర్స్ అధికారి శ్రీధర్ గుర్తించినట్టు చెప్పారు. సోమవారం కూడా తిరువూరులోని మూడు ఎరువుల దుకాణాలను గుంటూరు డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ కార్యాలయం టీమ్ సభ్యులు ఆకస్మిక తనిఖీ చేశారన్నారు. లైసెన్స్‌లో సోర్స్ సర్టిఫికెట్ అమెండ్మెంట్, స్టాక్ రిపోర్ట్ అప్డేట్ లేనందున ఎరువుల నియంత్రణ చట్టం 1985 ఉల్లంఘన కింద డీలర్లకు షో కాజు నోటీస్ ఇచ్చినట్లు తెలిపారు. ఒక షాప్‌కు రూ. 40,508 విలువ గల 6,840 టన్నుల యూరియా అమ్మకాలు తాత్కాలిక నిలుపుదల చేసినట్టు తెలిపారు. మండలంలోని మునకుళ్ళ, వావిలాల గ్రామాల్లోని సొసైటీలలో ఎరువుల అమ్మకాలపై తనిఖీలు చేపట్టినట్లు చెప్పారు.

కష్టాలు...నష్టాలు

- మొంథా, దిత్వా తుపాన్లతో దెబ్బతిన్న వ్యవసాయం
- చేపల వేట బోట్లు, ఆక్వా చెరువులకు నష్టం
- ఆక్వా పరిహారానికి అనాథీనం, ఎస్సైన్డ్ అడ్డంకులు,

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

ముగిసి పోతున్న 2025 సంవత్సరంలో పలు తరగతుల ప్రజలు తీవ్ర కష్టాలు, నష్టాలు చవిచూశారు. ఖరీఫ్ సీజన్‌లో సకాలంలో ఎరువులు అందక రైతులు అవస్థలు పడ్డారు. తీరా పంటలు కొద్ది రోజుల్లో చేతికి వస్తాయనగా అధిక వర్షాలు, మొంథా, దిత్వా తుపానుల ప్రభావంతో కీలకమైన వ్యవసాయం, ఉద్యాన పంటలకు, ఆక్వా రంగాలకు తీరని నష్టం వాటిల్లింది. అత్యధిక విస్తీర్ణంలో సాగవుతున్న వరి పంట సాధారణ పద్ధతిలో నూర్పిడికి వాతావరణం అనుకూలించక యంత్రాలను అధికంగా వినియోగించడంతో వ్యవసాయ కార్మికులకు పనిదినాలు గణనీయంగా తగ్గిపోయాయి. ఆ మేరకు ఆదాయాలు కోల్పోయారు. రైతులు, కౌలు రైతులు, ఆక్వా సాగుదారులకు కోలుకోలేని దెబ్బతగిలింది. ఆక్వాలో దెబ్బతిన్న అనాథీనం, ఎస్సైన్డ్ భూముల్లోని చెరువులకు రిజిస్ట్రేషన్ చేయకపోవడంతో కనీస పరిహారం అందే పరిస్థితి లేకుండా పోయింది.

పారిశ్రామికంగా వెనుకబడిన కృష్ణా జిల్లాలో వ్యవసాయం, ఆక్వా, సముద్ర వేటలు ప్రాధాన్యతగా ప్రజలు ఆదాయం, ఉపాధి పొందుతున్నారు. రాష్ట్రంలోనే అత్యధికంగా జిల్లాలో 1.55 లక్షల హెక్టార్లలో వరి సాగయింది. తుపానులు వర్షాల దెబ్బకు సగటున ఎకరాకు అత్యల్పంగా 75 కిలోల బస్తాలు 10 నుంచి అత్యధికంగా 18 బస్తాల వరకు దిగుబడులు తగ్గిపోయాయి. బస్తాకు రూ.1792 ఎంఎస్‌పిని పరిగణలోకి తీసుకుంటే కనిష్టంగా ఒక్కో రైతు, కౌలు రైతు ఎకరాకు రూ.17,920 నుంచి గరిష్టంగా రూ.32,256 వరకు నష్టపోయారు. 33 శాతానికిపైగా నేలవాలి దెబ్బతిన్న పంటను మాత్రమే పరిగణలోకి తీసుకోవడంతో కేవలం 31,135 హెక్టార్లలో 61,285 మంది రైతులు రూ. 41 కోట్లా 27 లక్షల 50 వేలు నష్టం వాటిల్లినట్లు చూపారు. కృష్ణానది పరీవాహక ప్రాంతాల్లో వరుదలకు దెబ్బతిన్న పంటలను ముందుగా పరిహార జాబితాల్లో చేర్చారు. తుపాన్లకు కేవలం 686 హెక్టార్లలో 1478 మంది రైతులకు రూ. 2.34 కోట్లు పరిహారం అందించాలని నివేదికలు రూపొందించారు. వరి పంట చేతికి వచ్చే సమయంలో వాతావరణ మార్పులతో ఈ సీజన్‌లో అత్యధిక విస్తీర్ణంలోని వరిని యంత్రాలతో నూర్చారు. ఈ సీజన్‌లో సహజంగా ఉపాధి కార్మికులకు 50 రోజులు పనిదినాలు దొరకాల్సి ఉంది. యంత్రాల సంఖ్య పెరగడంతో కేవలం 25 రోజులు మాత్రమే పనిదొరికింది. దీంతో కార్మికులు సగం పనిదినాలు కోల్పోయారు. జిల్లాలో అత్యధిక విస్తీర్ణంలో పంటలలు సాగుచేస్తున్న కౌలు రైతులు అప్పులపాలయ్యారు. ప్రభుత్వ పరిహారం జాబితాల్లోనూ వీరి పేర్లు అరకొరగానే నమోదు చేశారు. తుపాన్లకు 460 గృహాలు దెబ్బతినగా, కోటీ 48 లక్షల 36 వేల రూపాయలు, మృత్యువాత పడిన 13 పశువులు యజమానులకు రూ.1.40 లక్షలు పరిహారం అందించాలని నివేదికలో (మిగతా 2లో)

ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ

ప్రజాశక్తి క్యాలండర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్

ప్రజాశక్తి - విజయవాడ : ప్రజాశక్తి నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మంగళవారం ఆవిష్కరించారు. కలెక్టర్ ఛాంబర్లో ఈ కార్యక్రమం జరిగింది. ప్రత్యేకతలతో ఆలోచింప చేసే విధంగా ఎంతో ఆకర్షణీయమైన రీతిలో క్యాలెండర్ తీసుకొచ్చిన ప్రజాశక్తిని అభినందించారు. ప్రజాశక్తి సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రజాశక్తి ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల కన్వీనర్ ఎంబి నాథన్, సమన్వయ కమిటీ సభ్యులు డి.యోహాన్, విలేకరులు వి.హెచ్.రాజు, పి.వెంకటేశ్వరరావు, సిబ్బంది ఎస్.రమణరావు, చుక్కా శ్రీకాంత్, టి.నరేష్, ఎ.రామచంద్రరావు పాల్గొన్నారు.

నేడు ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

ప్రజాశక్తి - విజయవాడ : నూతన సంవత్సరం నేపథ్యంలో డిసెంబర్ 31వ తేదీనే ఎన్‌టిఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేయాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. 303 కొత్త పెన్షన్‌లతో కలుపుకొని 2,28,592 పెన్షన్లకు దాదాపు రూ.98.95 కోట్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కలెక్టర్ లక్ష్మీశ...మంగళవారం డీఆర్‌డీఏ పీడీ, ఆర్‌డీవోలు, మునిసిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలతో ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీపై టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. లబ్ధిదారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ సందేశాన్నీ అందించాలన్నారు. డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, తిరువూరు ఆర్‌డీవో కె.మాధురి, నందిగామ ఆర్‌డీవో కె.బాలకష్ణ పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు

గత 40 సం॥లకుపైగా వ్యాయామోపాధ్యాయునిగా, వ్యాయామ అధ్యాపకునిగా మరియు గ్రేడ్-2 ప్రధానోపాధ్యాయునిగా విశేష సేవలు అందించి ఎందరో విద్యార్థినీ, విద్యార్థులకు మార్గదర్శకులుగా నిలిచిన స్నేహశీలి, మృదుస్వభావి, శాంత స్వభావుడు, నిష్కల్మష హృదయుడు విద్యారంగంలో అంకితభావంతో సేవలందించి ప్రధానోపాధ్యాయునిగా ఉద్యోగ విరమణ చేయుచున్న

శ్రీ మేరుగు క్రిస్టాఫర్ గారికి

హృదయపూర్వక శుభాకాంక్షలు... వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో విలసిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ...

శ్రీ & శ్రీమతి మేరుగు క్రిస్టాఫర్ గార్లు

గ్రేడ్-2 హెచ్.ఎం., జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పెనుగొలను.

సంగెపు జమలయ్య, M.E.O.-2, నూజివీడు

మేరుగు జయశీలన్‌రావు, SA (BS), ZPHS ఆర్లపాడు

బొల్లెపోగు కిరణ్‌కుమార్, SA (PS) ZPHS గంపలగూడెం

మేరుగు సురేష్, SGT, MPPS గోసవీడు

మేరుగు నాగేశ్వరరావు, SGT MPPS (NHW) ఊటుకూరు

గంజాయితో భవిష్యత్తు శూన్యమే

జెవివి జిల్లా కార్యదర్శి గంగాధర రావు

ప్రజాశక్తి - ఏ కొండూరు : గంజాయి అత్యంత ప్రమాదకరమైన మత్తు పదార్థమని, దీనిని సేవించిన వారు విచక్షణ కోల్పోయి ప్రవర్తిస్తారని, ఒకసారి దానికి అలవాటు పడితే మానడం కష్టమని జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి గంగాధరరావు అన్నారు. ఎ.కొండూరు మండలం కంభంపాడులోని జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో జన విజ్ఞాన వేదిక, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వినియోగంపై విద్యార్థినీ విద్యార్థులకు మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈసందర్భంగా గంగాధరావు మాట్లాడుతూ ముఖ్యంగా విద్యార్థులు తమ భవిష్యత్తును దష్టిలో ఉంచుకొని మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. కొందరు యువకులు గంజాయితో పాటు ఇతర మాదకద్రవ్యాలకు బానిసలుగా మారి తమ జీవితాలను చేతులారా పాడు చేసుకుంటున్నారని (మిగతా 2లో)

కార్మికులకు అండగా సిఐటియు నిరంతర పోరాటం

విశాఖపట్నంలో బుధవారం ప్రారంభమవుతున్న సిఐటియు అఖిలభారత మహాసభను జయప్రదం చేయడానికి విస్తృత ప్రచారం నిర్వహించామని యూనియన్ కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి మాదల వెంకటేశ్వరరావు తెలిపారు. నాలుగో తేదీన బహిరంగ సభకు కార్మికులను సమీకరిస్తున్నట్లు చెప్పారు. మండల కేంద్రాల్లో ర్యాలీలు, ఫ్యాక్టరీల గేట్‌ల వద్ద, కార్మికవాడల్లో మీటింగ్‌లు, కరపత్రాలు పంపిణీ, శ్రామికోత్సవ్ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇటీవల కాలంలో కార్మిక సమస్యలపై జిల్లాలో పలు ఆందోళన పోరాటాలను నిర్వహించామన్నారు.



ప్రత్యేక కథనం 5లో

స్పీడ్ ఆఫ్ డూయింగ్‌తో చేయూత

కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ

ప్రజాశక్తి - విజయవాడ : స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త నినాదాలకు అనుగుణంగా జిల్లాలో పారిశ్రామిక రంగ అభివృద్ధికి చొరవ చూపుతున్నామని.. పెట్టుబడిదారులకు అన్ని విధాలా సహాయసహకారాలు అందిస్తామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ లక్ష్మీశ.. ఇటీవల విశాఖపట్నం పార్టనర్‌షిప్ సమ్మిట్-2025 సందర్భంగా అవగాహన ఒప్పందాలు (ఎంఓయూ) కుదుర్చుకున్న పారిశ్రామికవేత్తలతో సమావేశం నిర్వహించారు. పరిశ్రమల స్థాపనకు అవసరమైన భూ సంబంధిత అంశాలపైనా సమావేశంలో చర్చించారు. విజయవాడ, నందిగామ, తిరువూరు డివిజన్ల పరిధిలో ల్యాండ్ బ్యాంకు వివరాలతో సమగ్ర నివేదికలను సిద్ధం చేయాలని ఆర్‌డీవోలకు సూచించారు. ఈ సమావేశంలో రాంకో సిమెంట్స్, అమరావతి బోటింగ్ క్లబ్, నవతరం సినీ స్టూడియోస్ తదితర సంస్థలకు చెందిన పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు. అలాగే ఈ సమావేశంలో ఏపీఐఐసీ, జిల్లా పరిశ్రమల కేంద్రం, పర్యాటక శాఖ అధికారులు పాల్గొన్నారు.

సమిష్టి కృషితో ఎన్నో విజయాలు

- కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ
- జిడిడిపి, తలసరి ఆదాయం వృద్ధిపై దృష్టి

ప్రజాశక్తి - విజయవాడ : ఏడాది కాలంలో సమష్టి కృషితో ఎన్నో విజయాలను సొంతం చేసుకున్నామని, ఈ ప్రగతి పథం స్ఫూర్తిగా ఇకపైనా సరైన విశ్లేషణతో వినూత్నంగా జిల్లా సమగ్రాభివృద్ధికి ముందడుగు వేద్దామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులకు దిశానిర్దేశం చేశారు. మంగళవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్‌ఎంతో కలిసి కీలక ప్రగతి సూచికల(కేపీఐ)తోపాటు జిల్లా అభివృద్ధికి, ప్రజల క్షేమం, సంక్షేమానికి ఏడాది కాలంగా చేపట్టిన ప్రత్యేక కార్యక్రమాలు, సాధించిన విజయాలు, వాటి స్ఫూర్తితో కొత్త ఏడాది కార్యాచరణపై సమీక్షించారు. 12 నెలల్లో మైలురాళ్లను గుర్తుకు తెస్తూ వచ్చే ఏడాదిలో స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుంటూ ముందుకెళ్లాల్సిన ఆవశ్యకతను ఉద్ఘాటించారు. ఈసందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా, స్వర్ణాంధ్ర లక్ష్యాలను చేరుకునే క్రమంలో సంక్షేమ పథకాల సమర్థ అమలుతో పాటు అన్ని రంగాల్లోనూ అభివృద్ధిని కాంక్షిస్తూ చెప్పుకోదగ్గ ఫలితాలు సాధించామని తెలిపారు. కేపీఐలో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలవడం ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. యోగాంధ్ర సందర్భంగా ప్రపంచ రికార్డుల నమోదు, స్వచ్ఛ సర్వేక్షణ్ జాతీయస్థాయి పురస్కారాలు, ఆకాంక్షిత బ్లాకుల అభివృద్ధి సూచికల్లో నీతి ఆయోగ్ బంగారు పతకాలు.. ఇలా చెప్పుకుంటూ వెళ్తే ఎన్నో గుర్తింపులు సాధించామన్నారు. భారీ కార్యక్రమాలతోపాటు దసరా ఉత్సవాలు, విజయవాడ్ ఉత్సవ్‌ను ఘనంగా నిర్వహించి టీమ్ ఎన్‌టీఆర్ గౌరవ సీఎంగారి ప్రశంసలు సైతం అందుకుందన్నారు. వీటిని స్ఫూర్తిగా తీసుకొని కొత్త ఏడాదిలోనూ జీడీడీపీ, జీవీఏ, తలసరి ఆదాయం వంటి ఆర్థిక సూచికల్లోనూ లక్ష్యాలను చేరుకునేందుకు కృషిచేద్దామని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.

ప్రతి సూచికలోనూ ఏం మన లక్ష్యం

ప్రతి కీలక ప్రగతి సూచికలో (కేపీఐ)లో ఏం గ్రేడ్ మన లక్ష్యమని.. సాధించిన స్కోరు ప్రకారం నవంబర్ వరకు చూస్తే ఎ.కొండూరు మండలం 129 సూచికల్లో 92 స్కోరుతో, నందిగామ 136 సూచికల్లో 90 స్కోరుతో, తిరువూరు 124 సూచికల్లో ఏ ప్లస్ గ్రేడ్ సాధించాయని తెలిపారు. ప్రతి మండలం, ప్రతి సూచికలోనూ ఏ ప్లస్ గ్రేడ్‌ను చేరుకునేందుకు మరింత కృషిచేయాలని సూచించారు. సమావేశంలో సీపీవో వై.శ్రీలత, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పుష్పాంజలి తెలుగు, హిందీ పాటల కచేరీ

విజయవాడ : పుష్పాంజలి రిథమ్స్ (పాటల పాఠశాల) ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి గాంధీనగర్ ఆశిష్ స్టూడియోస్‌లో తెలుగు, హిందీ సినీ పాటల కచేరీ జరిగింది. ఔత్సాహిక గాయకులు బాలాజీ కుమార్ (ఆర్గనైజర్), సీతాదేవి (వ్యాఖ్యాత), జి.విశ్వనాథ్, ప్రసాద్, శ్రీనివాస్, కనకదుర్గ, సూర్య, మున్నాభాయ్ తదితరులు పలు పాటలు పాడి ప్రేక్షకుల్ని ఆకట్టుకున్నారు.

విక్రయ ఆగ్రిమెంట్ రద్దు ప్రకటన

మా క్లయింటు కృష్ణాజిల్లా, పెడన మండలం, పెడన నగరం, 6వ బ్లాక్, డోర్ నెం : 6/155-4, వాస్తవ్యులు శింగంరాజు లేటు కామేశ్వరరావు గారి కుమారుడు మాల్లప రాజు గారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా...

కృష్ణాజిల్లా, పెడన నగర, 7వ వార్డు వాస్తవ్యులు వాస్తవ్యులు షేక్ బాబు గారి భార్య ఆబిదున్నిసా గారు ది. 23-04-2015న నా క్లయింట్ సర్వ సంపూర్ణ స్వాధీన హక్కుభుక్తములతో అనుభవించున్న నివేశన స్థలమును అమ్మచూపుచు సదరు అబిదున్నిసా గారితో అస్వాధీన అగ్రిమెంట్ చేసికొని బయానగా కొంత మొత్తంను ఇచ్చి యున్నారు. ఆ తదుపరి మిగతా మొత్తాన్ని చెల్లించి రిజిష్టరు చేపించు కొంటామని నమ్మపలికి యున్నారు. తదుపరి నా క్లయింటుకు ఎలాంటి పెమెంట్‌లు చేయలేదు. రిజిస్ట్రేషన్ గురించి ఎలాంటి సమాచారం లేదు. కావున సదరు సేల్ అగ్రిమెంట్‌ను రద్దు చేయుచు నా క్లయింటు ఈ ప్రకటన నను ప్రకటించడమైనది. ఎవరికైన ఏమైన అభ్యంతరము లున్నచో ఈ ప్రకటన వెలువడిన 10 రోజుల లోపు ఈ క్రింది అడ్రసు కు లిఖిత పూర్వకంగ తెలుప గలరు, గడువు తదుపరి వచ్చు ఏలాంటి క్లెయిములు మా క్లయింట్ ను బైండు చేయజాలవని ఇందు మూలంగా తెలియ జేయడ మైనది.

షెడ్యూలు:- కృష్ణాజిల్లా, పెడన సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా పెడన మున్సిపల్ ఏరియాలో చేరిన బ్లాకు నెం: 4, సమీప డోర్ నెం : 4/305 దాఖలా 0-25సెంట్లున్నా లోని య.0-03ట్లు స్థిరాస్తి నివేశన స్థలంకు హద్దులు తూర్పు: అబ్దుల్ ఖయ్యూం గారి స్థలం, దక్షిణం: తుమ్మల అరుణ కుమారి గారు ఇతరులకు విక్రయించిన ఆస్థి, పడమర : నా క్లయింటు చే వదలబడిన నడకదారి, ఉత్తరం : నా క్లయింటు కు చెందిన స్థలం, యీ నాలుగు హద్దుల మధ్య గల య0.03 భూమికి హక్కులతో కలిపి, యావత్ యీజ్‌మెంట్ హక్కులతో

ఇట్లు:-
ప్రత్తిపాటి యస్.వి ప్రసాదరావు,
శ్రీమతి కె.తేజోమయి,
ఎన్.రాజేశ్వరి,
జి.ఫణి కుమార్
న్యాయవాదులు
Vijayawada,
Date. 30/12/25
డోర్ నెం: 24-24-23/ఎ, రజక వీధి,
దుర్గాపురం, విజయవాడ-3,
ఫోన్:98482 64219

బ్యాంకు ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి - కంచికచర్ల : వారంలో ఐదు రోజుల పని దినాల విధానం అమలు పరచాలని డిమాండ్ చేస్తూ వివిధ బ్యాంకుల సిబ్బంది కంచికచర్లలో నిరసన వ్యక్తం చేశారు. కంచికచర్ల సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వద్ద యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ పిలుపు మేరకు స్టేట్ బ్యాంక్, సెంట్రల్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్, కెనరా బ్యాంక్, ఇండియన్ బ్యాంక్ సిబ్బంది మంగళవారం నిరసన తెలిపారు. ఇప్పటికే ఆర్‌బిఐ, సెబి, ఎల్‌ఐసి, నాబార్డ్, ఎన్‌ఐసిఎల్, ఓఐసిఎల్, యుఐఐసి వంటి అనేక ప్రభుత్వ రంగ సంస్థలలో ఐదు రోజుల పని దినాల విధానం అమలులో ఉందని గుర్తుచేశారు.

CHANGE OF FATHER NAME

I, Kalasani Devan Yadav, S/o. Kalasani Nageswara Rao, R/o. Door No.6-304-2, Janmabhumi Road, Nadim Tiruvuru, Tiruvuru Mandal, NTR Dist. Andhra Pradesh -521 235, hereby declare that in my SSC Marks Memo my father name mentioned as Kalasani Nageswara Rao. I hereby proposed to change my father's name as **Kalasani Gopala Nageswara Rao** in my educational records.
Date: 31.12.2025

బహిరంగ ప్రకటన

నా క్లయింటు మొహమ్మద్ గౌస్ మొహిద్దీన్, తండ్రి మొహమ్మద్ అన్వర్, నివాసం: డోర్ నెం: 75-6-9, మసీదు స్ట్రీట్, భవనీపురం, విజయవాడ, వారి సంజాషీ పోంది యావన్మందికి తెలియజేయునది ఎమనగా నా క్లయింటు ది.16-12-2025వ తేదిన మధ్యాహ్నం 2 గం॥ సమయంలో చిట్టినగర్‌లో జిరాక్స్ షాపుకీ వెళు చుండగా గులాబి రంగు కవర్ దారిలో పడిపోయినది. ఆ కవరులో డ్యాకుమెంటు నెం:5179/1999 కలదు. వెంటనే నా క్లయంటు చుట్టుప్రక్కల వెదికినరు, చుట్టుప్రక్కల వాకబు చేసిన ఫలితం లేకపోయినది. కావున పైన తెలిపిన డాక్యుమెంటు ఎవరికైనా దొరికిన యెడల యీ క్రింది తెలిపిన అడ్రసులోని లాయర్ గారికి కాని, నా క్లయింటుకు ప్రత్యక్షంగా కాని అప్పగించి మంచి పారితోషికం పోందగలరు. అవిధంగా కాక ఆ ఒరిజినల్ దస్తావేజును ఉపయోగించి ఎవిధమైనా లావాదేవిలు గాని, అన్యక్రాంతములు జరిపినను నా క్లయింటు బైండు కాజాలరని యిందు మూలంగా తెలియజేయడమైనది.

S. Srinivas,
Advocate,
#41-4-23, 1st floor, Metla Bazar,
Krishnalanka, Vijayawada -13.
Cell: 9248924853.

స్కానింగ్ పాయింట్ వద్దే లడ్డూ ప్రసాదం

ప్రజాశక్తి- విజయవాడ సిటీ : కనకదుర్గమ్మ దర్శనానికి రూ.500 అంతరాలయ టికెట్‌తో వచ్చే వారికి ఉచిత లడ్డూ ప్రసాదాన్ని ఇకపై నేరుగా టికెట్ స్కానింగ్ పాయింట్ వద్దే పంపిణీ చేయనున్నారు. గతంలో దర్శనం తర్వాత ప్రసాదం కౌంటర్ల వద్దకు వెళ్లాల్సి వచ్చేదని, ఇప్పుడు స్కానింగ్ పాయింట్ వద్దే పంపిణీ చేస్తామని అధికారులు తెలిపారు.

పేదలకు దుప్పట్ల పంపిణీ

విజయవాడ : స్థానిక సత్యనారాయణపురం శివాజీ కేఫ్ సెంటర్ లోని శంగేరి పాదుకా క్షేత్రంలో మంగళవారం నిరుపేద బ్రాహ్మణు లకు దుప్పట్ల పంపిణీ జరిగింది. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, దాతలు మార్కండేయులు, వెంకటేశ్వరరావు, శ్రీనివాస్, దివాకర్, ఫణి, వసంత కుమార్, బి.ఆంజనేయరాజు, వెంకటరెడ్డి, హరి, వేములు చారిటీస్ సభ్యులు పాల్గొన్నారు. అతిథులుగా గౌతమ్ రెడ్డి, వేముల హజరత్తయ్య గుప్తా, శర్వాణిమూర్తి, బలరామకృష్ణమూర్తి, గోపీనాథ్ తదితరులు పాల్గొని నిర్వాహకుల సేవాభావాన్ని అభినందించారు.

ప్రకటన

నా క్లయింటు **TATA CAPITAL LIMITED,** విశాఖపట్టణం, రిప్రజెంటెండ్ బై మేనేజర్ వారి సంజాయిషీ పొంది ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా

ఈ దిగువ షెడ్యూలు ఆస్థిని చాట్ల చెన్న కేశవులు గారి భార్య చాట్ల కల్పన గారు ది. 11-12-2025న జగ్గయ్యపేట సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో దస్తావేజు నెం. 9801/2025రుగా రిజిష్టర్ కాబడిన హక్కు విడుదల దస్తావేజు రీత్యా దఖలు పొందిన షెడ్యూలు ఆస్థిని సర్వ, సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములతో నిర్వివాదముగా అనుభవించుచున్నారు.

ఇట్టి స్థితిలో ఈ దిగువ షెడ్యూలు ఆస్థిని చాట్ల కేశవులు గారి భార్య చాట్ల కల్పన గారు హామీగా ఉంచి ఋణ సౌకర్యం పొందుట కొరకు **TATA CAPITAL LIMITED,** విశాఖపట్టణం వారికి అభ్యర్థన చేసియున్నారు.

కావున ఎవరికైననూ ఈ దిగువ షెడ్యూలు ఆస్థిపై గాని, ఎవరికైననూ, చట్టరీత్యా చెల్లదగు క్లయిములు గాని, మరి ఏ విధమయిన అభ్యంతరములు గాని ఉన్నయెడల, వారు ఈ ప్రకటన తేది నుండి 07 రోజులలోపుగా లిఖిత పూర్వక ఆధారములతో తెలియ పరచగలరు. సదరు గడువు తేదీలోగా చట్ట ప్రకారము చెల్లదగు ఎటువంటి అభ్యంతరములు గాని రాని యెడల, షెడ్యూలు ఆస్థిని నిర్వివాద ఆస్థిగా ఎంచి, నా క్లయింటు షెడ్యూలు ఆస్థిని హామీగా స్వీకరించి, ఋణ సదుపాయము కలుగజేయుదురు. ఆదర్శిలా వచ్చు ఎట్టి అభ్యంతరములు, క్లయిములుగానీ, చట్టపరంగా బైండు చేయ జాలవనియు, నా క్లయింటు షెడ్యూలు ఆస్థిపై పొందు హామీ మరియు తనఖా హక్కులను భంగము చేయజాలవనియూ ఇందుమూలముగా తెలియజేయుటమైనది.

షెడ్యూలు : ఎన్.టి.ఆర్. జిల్లా, జగ్గయ్యపేట సబురి॥ వారి యిలాకా పెనుగంచిప్రోలు మండలం, పెనుగంచిప్రోలు గ్రామ పంచాయతీ లిమిట్సులో ఉండబడిన పెనుగంచిప్రోలు గ్రామములోని ఆర్.ఎస్.నెం 439రు దాఖలా చ॥గ॥ 120లు నివేశన స్థలములో డోరు నెం.7-96రు గల అసెస్మెంట్ నెం.1296రు గల ఆర్.సి.సి. డాబా యింటికి హద్దులు :
తూర్పు : దారెల్లి వెంకటేశ్వర్లు గారి ఇల్లు
దక్షిణం : చాట్ల కిషోర్ గారి ఇల్లు
పడమర : పిడమర్తి నరసింహరావు గారి ఇల్లు
ఉత్తరం : సి.సి.రోడ్డు

V(G) VIJAYA, Advocates
Flat No. 104, Ground Floor, Shree Ganesh Enclave, Dondaparthi, Near Yerukamamba Temple, VSP-530016
Cell : 9848282374, 8106523333, 9848286374

IN THE COURT OF THE A.P. CO - OPEATIVE TRIBUNAL AT VIJAYAWADA
M.P NO. 201/2025 O.P NO. 63/2024

Between:-
The Mithra Mutually Aided Co-operatuve Thrift and Credit Socicty limited, Regd.No. AMC/KNA/DCO/2019/124, Rep. by it s Chief Executive Officer, Gannavaram, Krishna District. ... Petitioner

AND

R1: Songa Anand Kumar, S/o Subba Rao, D.No. 8-85/1, Atkur Village, Ungutur Mandal, Krishna District - 521286.
R2: Songa Jenny, W/o Anand Kumar, D.No. 8-85/1, Atkur Village, Ungutur Mandal, Krishna District - 521286.

పై నెంబరు గల ఓ.పి.లో పిటీషనరు అయినటువంటి సోసైటీవారు రెస్పాండెంటు అయినటువంటి మీపై రావలసిన బాకీ నిమిత్తం సదరు పై కోర్టులో ఓ.పి వేసియున్నారు. శ్రీ కోర్టువారు ఎన్ని సమన్లు పంపిననూ అందుకొనక కాలయపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు పేపరు పబ్లికేషన్‌కు ఉత్తర్వులు జారీచేసియున్నారు. కావున మీరు ది.29-12-25వ తేదిన ఉదయం 10-30 గం॥లకు శ్రీ కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, లేదా ప్లీడరు గారి ద్వారా గానీ హాజరై ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకొనగలరు. లేనిచో పై నంబరు గల పిటీషన్‌ను మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయుటమైనది.

వాయిదా తేది: 29-01-2026

M. Parameswara Rao
B.com.,LL.B., Advocate,
D.No.31-15-11, Katurivari Street,
Machavaram Down, Vijayawada-520004,
Cell: 9390606066

వేలంప్రకటన

మహారాజశ్రీ కృష్ణాజిల్లా మచిలీపట్నం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E. P. No.30/2020 In O.S.No. 278 /2019

Between :
నరాలశెట్టి వెంకటలక్ష్మీ .... D.Hr
మరియు
1) చింతల నాగసులోచన
2) చింతల శివరామయ్య ... J.Drs

పై నెంబరు డిక్రీ బాకీని రాబట్టుకునే నిమిత్తం 1వ J.Dr యొక్క సంపూర్ణ స్వాదీన హక్కు భుక్తములలో గల యీ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్థిని ది. 22-01-2026న ఉదయం గం॥ 10-30 ని॥ల నుండి పై కోర్టు వారి యెదుట వేలం వేయబడును. కావున పాడుకొనదలచినవారు సదరు వేలం పాటలో పాల్గొని వేలం షరతులకు లోబడి పాటపాడుకొనవచ్చును.

షెడ్యూలు: కృష్ణా జిల్లా, మచిలీపట్నం సబ్‌రిజిస్ట్రారు వారి యిలాకా కాలేఖాన్ పేట, శివగంగ ఏరియాలోని డోర్ నెం. 1-144/6 నందుగల చ. గ. 336ల నందు గల R.C.C. బిల్డింగునకు గల హద్దులు: తూర్పు: రోడ్డు, దక్షిణం: కొండేటి చిననాంచారమ్మ గారి ఇల్లు, పడమర: సమ్మెట లక్ష్మీ & కోలపల్లి శివయ్య గార్ల ఇల్లు, ఉత్తరం: కొక్కిలి గడ్డ బిక్షాలుగారి ఇల్లు. యీ హద్దుల మధ్య చ. గ. 336ల ఇండ్ల స్థలం అందుగల బిల్డింగ్.

D.Hr విలువ :Rs. 4,00,000/-
అమీనా విలువ : Rs.16,00,000/-
మార్కెట్ విలువ: Rs.49,16,800/-

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వేలం తేదీ:22-01-2026

ఇట్లు
కొట్టి రఘురామ్
D. Hr తరపున న్యాయవాది
మచిలీపట్నం

కష్టాలు...నష్టాలు

(మొదటి పేజీ తరువాయి)

పేర్కొన్నారు. **మత్స్యకారుల బోట్లు..ఆక్వా చెరువులకు నష్టం**

లక్షా 9 వేల ఎకరాల్లోని చెరువుల్లో చేపలు, రొయ్యలు, పీతలు (ఆక్వా) ఉత్పత్తులు వస్తున్నాయి. తీర ప్రాంతంలోని నాగాయలంక, కోడూరు, మచిలీపట్నం, కృత్తివెన్ను మండలాల్లో వేలాది ఎకరాల్లో ఆక్వా చెరువులు దెబ్బతిన్నాయి. అనాధీన, ఎస్సైన్డ్, రివర్‌బెడ్ భూముల్లోని వేలాది ఎకరాల ఆక్వా చెరువులను ప్రభుత్వం పరిగణలోకి తీసుకోలేదు. పట్టా భూములకు సంబంధించి 397.60 హెక్టార్లలో ఆక్వా సాగు చేస్తున్న 558 మంది నష్టపోయినట్లు నివేదికలో పేర్కొన్నారు. రూ.కోటి 18 లక్షల 70 వేల మేర పరిహారం అందాల్సి ఉంది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో ప్రకృతి వైపరీత్యాలతో మూడు త్రైమాసికాల్లో ప్రజలకు కష్టాలు, నష్టాలు మిగిలాయి.

గంజాయితో భవిష్యత్తు శూన్యం

ఆవేదన వ్యక్తం చేశారు. చెడు అలవాట్లకు దూరంగా ఉన్నవారు తమ లక్ష్యాలను సాధించుకుంటారని, అలానే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏ కొండూరు పోలీస్ జాషువా, పాఠశాల హెచ్‌ఎం రాజారావు, వికాస్ కళాశాల ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు, గిరిజన సంఘం నాయకులు కుమార్ నాయక్, ప్రజా సంఘాల నాయకులు జెట్టి వెంకటేశ్వరరావు, పాలెం ఆనందరావు పాల్గొన్నారు. కంభంపాడు జడ్‌పి పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, వికాస్ డిగ్రీ కళాశాల విద్యార్థులు సుమారు 400 మంది పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : అధిక ఆదాయం తెచ్చిపెట్టే ప్రకృతి వ్యవసాయం వైపు రైతులకు అవగాహన కల్పించి ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ డికె బాలాజీ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లాలోని మండల వ్యవసాయ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులతో (వీఏఏ) ప్రకృతి వ్యవసాయ సాగుపై మాట్లాడి జిల్లాలోని రైతులను ఆ దిశగా ప్రోత్సహించడంపై వారికి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వాలు రైతులకు సబ్సిడీ రూపంలో విత్తనాలు, రసాయనిక ఎరువులు సరఫరా చేయడంతో పాటు మద్దతు ధర కల్పించి ధాన్యం కొనుగోలు చేస్తున్నప్పటికీ స్వల్ప ఆదాయాన్ని పొందుతున్నారన్నారు. పెట్టుబడి వ్యయం

పెరిగిపోయి రైతులు నష్టాల ఊబిలో కూరుకుపోతున్నారని, వారిని మంచి లాభాలు పొందే దిశగా నడిపించేందుకు ప్రకృతి వ్యవసాయం సాగు వైపు ప్రోత్సహించాలని సూచించారు. రసాయనిక ఎరువులతో పండించే పంటలతో మానవుల ఆరోగ్యానికి కలిగే దుష్ప్రభావాలను వివరించాలని, అదేవిధంగా ప్రకృతి వైపరీత్యాల సందర్భంలో పరిస్థితులను తట్టుకొని నిలబడే ప్రకృతి వ్యవసాయ పంటల సాగులో వ్యత్యాసాన్ని రైతులకు అర్థమయ్యే రీతిలో వివరించాలని సూచించారు. ఈ క్రమంలో అభ్యుదయ రైతు విజయరామ్ ప్రకృతి వ్యవసాయం వల్ల కలిగే ప్రయోజనాలను, సాగు అనుభవాలను అధికారులు, వీఏఏలతో పంచుకున్నారు. వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించాలని, సాగు పట్ల ఆసక్తి ఉన్నవారికి శిక్షణ ఇస్తానని ఆయన తెలిపారు. కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్లో వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు ఎన్ పద్మావతి, జె జ్యోతి, ఏపీ ప్రకృతి వ్యవసాయ డిపిఎం పార్థసారథి, డ్వామా పీడీ ఎన్వీ శివ ప్రసాద్ యాదవ్, ఏడి మణిధర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

రూ.225 కోట్లతో పామర్రు అభివృద్ధి : వర్ల

ప్రజాశక్తి-పామర్రు: గడచిన 18 నెలల్లో నియోజకవర్గంలో రూ.225 కోట్లతో అభివృద్ధి పనులు జరిగాయని ఎమ్మెల్యే కుమార్ రాజా అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలో వంతెనలు, రహదారుల

నిర్మాణం, పీహెచ్సీలు, సిహెచ్సిలు, హాస్టళ్ల నిర్మాణం చేపట్టామని, అన్న క్యాంటీన్, పామర్రు బస్టాండ్లను అభివృద్ధి చేశామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజలకు జవాబుదారీతనంగా పనిచేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారం లక్ష్యంగా తాను పనిచేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణా డెల్టా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, పామర్రు మార్కెటింగ్ యార్డ్ చైర్మన్ జన్ను శోభన్ బాబు, మాజీ చైర్మన్ మండపాక శంకర్ బాబు,పామర్రు టిడిపి అధ్యక్షులు పరస సుబ్రహ్మణ్యం,జిల్లా ప్రచార కమిటీ కార్యదర్శి చాట్ల పెద్ద రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని 104 ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : 104 వాహనాల ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని లేకుంటే దశల వారీగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఏపీ 104 ఎంఎంయు ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.వి. ఫణికుమార్ తెలిపారు. 104 ఉద్యోగుల సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏపీ 104 ఎంఎంయు ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి కలెక్టరేట్ ధర్నా చౌక్లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫణికుమార్ మాట్లాడుతూ.. భవ్య యాజమాన్యం 104 ఉద్యోగులకు తీవ్రమైన అన్యాయం చేస్తోందని ఆరోపించారు. ప్రజలకు అందించాల్సిన మందులను 104 వాహనాల్లో తగినంతగా సరఫరా చేయడం లేదని, దీని వల్ల ఉద్యోగులపై పని ఒత్తిడి అధికమైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారం కోసం యాజమాన్యంతో పలుమార్లు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో రోడ్డెక్కాల్సి వచ్చిందన్నారు. డిసెంబర్ 19 నుంచి 23 వరకు ముందస్తు నోటీసులు జారీ చేసి వివిధ

రూపాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ఇకనైనా సమస్యలు పరిష్కరించకపోతే జనవరి రెండో తేదీన రౌండ్ టేబుల్ సమావేశం, ఆరవ తేదీన కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి బూర సుబ్రమణ్యం మాట్లాడుతూ ఈ పోరాటానికి సిఐటియు పూర్తి సంఘీభావం తెలుపుతుందన్నారు. భవ్య యాజమాన్యం తగ్గించిన వేతనాలను సవరించి పూర్తి వేతనాలు చెల్లించాలని, ప్రభుత్వం కూడా జీతాల పెంపునకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తొలగించిన క్యాజువల్ లీవ్లను పునరుద్ధరించాలని, ప్రభుత్వ సెలవులను 104 ఉద్యోగులకు కూడా వర్తింప చేయాలని కోరారు. ఈ ధర్నాలో జిల్లా అధ్యక్షులు ఎ.మురళీ కృష్ణ, కార్యదర్శి డి.వినయ్, కోశాధికారి బి. సుబ్బారావు, ఎన్. వెంకట తేజ పాల్గొన్నారు.

ఏపి ఎన్జిఓ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ఏపి ఎన్జిఓ కృష్ణాజిల్లా నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. స్థానిక ఎన్జి ఓ భవన్లో మంగళవారం జరిగిన ఎన్నికల్లో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా ఆకూరి శ్రీనివాసరావు, వి.సీతా

రామయ్య, కోశాధికారిగా పి.శోభన్ బాబు, అసోసియేట్ అధ్యక్షులుగా ఎస్.సునీల్ కుమార్, ఉపాధ్యక్షులుగా పి.భాస్కర్, ఎం.మాషియత్ అలీ, ఎ.సునీల్ కుమార్, ఎ.భాస్కర్ రావు, కెవివి సురేష్ బాబు, మహిళా ఉపాధ్యక్షురాలిగా జాహురున్నీసా బేగం, కార్యనిర్వాహక కార్యదర్శిగా ఆర్.హేమప్రకాష్, సంయుక్త కార్యదర్శిగా కె.రమాదేవి, కెవి.కోటేశ్వర రావు, ఎం.మధుబాబు, జి.చంటి బాబు, ఎన్.రమేష్, మహిళా విభాగం సంయుక్త కార్యదర్శిగా ఎం.రజినిలు ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల నిర్వాహకులుగా గుంటూరు జిల్లా ఏపీ ఎన్జిఓ అధ్యక్షులు జి. శ్రీనివాసరావు ఎలక్షన్ ఆఫీసర్గా, ఎన్టిఆర్ జిల్లా కార్యదర్శిగా అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్గా రమేష్, అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జానికి,పరిసిలకులుగా వ్యవహరించారు. అనంతరం ఎన్నికైన సభ్యులను ఆయా డిపార్ట్మెంట్ లకు చెందిన ఉద్యోగులు ఘనంగా సత్కరించారు. ఎన్నిక ముందు ఎన్జిఓ ప్రతినిధులు, ఉద్యోగులు నగరంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం యూనిట్ అధ్యక్షుడు సిహెచ్ లక్ష్మి శ్రీనివాస్, కార్యదర్శి శ్రీధర్, పాల్గొన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులంతా జిల్లా కలెక్టర్ బాలాజీని, జాయింట్ కలెక్టర్ నవీన్ని మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు.

కోడి పందేలకు అనుమతి లేదు : సిఐ

ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడు మండలం కోడి పందాలకు అనుమతి లేదని సిఐ మురళీకృష్ణ తెలిపారు. ఈ మేరకు పోలీసు వారి హెచ్చరిక పేరుతో కంకిపాడు పరిసర ప్రాంతాల్లో మంగళవారం ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. రాబోవు సంక్రాంతి పండుగ సందర్భంగా కంకిపాడు పరిసర ప్రాంతాల్లో కోడిపందాలు, గుండాట మూడుముక్కలాట మొదలగు ఎటువంటి జూదాలకు అనుమతి లేదని తెలియజేస్తూ ముందస్తు చర్యలు చేపట్టడమైందని సిఐ తెలిపారు.

రహదారికి శంకుస్థాపన

ప్రజాశక్తి-కంకిపాడు : పెనమలూరు నియోజకవర్గం కంకిపాడు మండలం వేల్పూరు గ్రామంలో రూ.25 లక్షల వ్యయంతో చేపట్టనున్న రహదారి నిర్మాణ పనులకు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ మంగళవారం శంకుస్థాపన చేశారు. గ్రామంలో ప్రధాన రహదారి అధ్వాన్నంగా

ఉండి ప్రయాణానికి ఇబ్బందిగా ఉన్న నేపథ్యంలో ప్రజల విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ నిధులు కేటాయించారు. దీంతో రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాప చేసి మరమ్మతు పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : శ్రీ కొండలమ్మ వారి కరుణాకటాక్షాలతో కొత్త సంవత్సరంలో ప్రజలందరికీ శుభాలు కలగాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. మంగళవారం స్థానిక ఏలూరురోడ్డులోని టిడిపి కార్యాలయంలో గుడ్లవల్లేరు మండలం వేమవరం గ్రామంలోని శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థాన 2026 నూతన సంవత్సర క్యాలెండర్లను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావుతో కలిసి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో గడిచిన ఏడాది కాలంలో గుడివాడ నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానం కమిటీ చైర్మన్ ఈడే మోహన్, ఆలయ ఈ.వో ఆకుల కొండలరావు, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, పండ్రాజు సాంబశివరావు, పెద్దూ వీరభద్రరావు, యార్లగడ్డ సుధారాణి, జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, పాల్గొన్నారు.

భూముల రీ సర్వేకు సహకరించాలి

ప్రజాశక్తి-మొవ్వ: మండల కేంద్రమైన మొవ్వలో చేపట్టే భూ సర్వేకు రైతులు సహకరించాలని మండల తహశీల్దార్ కు.మస్తాన్ సూచించారు. మండల కేంద్రమైన మొవ్వ గ్రామంలో జనవరి 2 నుంచి రీ సర్వే నిర్వహించనున్న నేపథ్యంలో రైతులకు అవగాహన కల్పించేందుకు మంగళవారం పురవీధులలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశం నిర్వహించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ తుమ్మ పూర్ణచంద్రరావు, కార్యదర్శి కెవి సోమేశ్వరరావు, సచివాలయ సర్వేయర్ షేక్ అబ్దుల్ అలీమ్, వీఆర్వో

మల్లేశ్వరి, అధికార పార్టీ నాయకులైన రైతులు మండవ బుజ్జి కోటేశ్వరరావు, మండవ వెంకటకష్ణారావు, తాతినేని పూర్ణచంద్రరావు, శీలం బాబురావు పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్యాగులు పంపిణీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని కూరాడ మండల పరిషత్ పాఠశాలలోని విద్యార్థులకు మంగళవారం స్కూల్ బ్యాగ్లు, వాటర్ బాటిళ్ల పంపిణీ చేశారు. ఈ

కార్యక్రమాన్ని దాత ప్రశాంతి చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని గుడ్లవల్లేరు ఆర్సిఎమ్ చర్చి ఫాదర్ మాథ్యూ చేతుల మీదుగా నిర్వహించారు.

సిహెచ్సిలో తనిఖీ

ప్రజాశక్తి-అవనిగడ్డ: అవనిగడ్డ ప్రభుత్వ ఏరియా వైద్యశాలలోని కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు చేసే పిపి యూనిట్ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ

అధికారి డాక్టర్ పి యుగంధర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మంగళవారం ఆసుపత్రికి వచ్చిన ఆయన పిపి యూనిట్ను తనిఖీ చేసి కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు జరగకపోవడంపై ఆరా తీశారు. ఇక నుంచి ప్రతి వారం కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. పీపీ యూనిట్ పరిధిలో ఉన్నటువంటి అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది అవనిగడ్డకు కుటుంబ నియంత్రణ కేసులను తీసుకొచ్చి శాస్త్ర చికిత్సలు చేయించాలని ఆదేశించారు. ఈ మేరకు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సర్క్యులర్ జారీ చేయడం జరుగుతుందని చెప్పారు. ఆయన వెంట డాక్టర్ మహేష్, డాక్టర్ సాయికిరణ్ లతోపాటు స్థానిక ఆరోగ్య పరిరక్షకులు కె.తారక రామారావు ఉన్నారు.

కూచిపూడి మాజీ ఉపసర్పంచ్ మృతి

ప్రజాశక్తి-మొవ్వ : మొవ్వ మండలం కూచిపూడి గ్రామ మాజీ ఉపసర్పంచ్ బోలెంకృష్ణ ప్రసాద్ (66) సోమవారం సాయంత్రం మృతి చెందారు.

ఆయన అంత్యక్రియలు శ్రీకాకుళంలో కృష్ణా తీరాన మంగళవారం నిర్వహించారు. బోలెంకృష్ణ ప్రసాద్ ఉప సర్పంచ్గా గ్రామాభివృద్ధికి కృషి చేశారు. ప్రసాద్కు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఆయన భౌతికకాయాన్ని కూచిపూడి రోటరీ క్లబ్ ఉపాధ్యక్షుడు, సర్పంచ్ భర్త కొండవీటి అమర బాలేశ్వర రావు, పమిడిముక్కల మాజీ ఎంపిపి శొంఠి వెంకటేశ్వరరావు, మొవ్వ ఏఎంసీ చైర్మన్ దోనేపూడి శివరామయ్యలతోపాటు పలువురు హాజరై నివాళులర్పించారు.

ఇల్లు దహనం

ప్రజాశక్తి-మొవ్వ: మొవ్వ మండలం కోసూరు గ్రామంలో సోమవారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో నివాస గృహం దగ్ధమైంది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా పెద్దిబోయిన సీతారామాంజనేయులుకు చెందిన ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో రూ.రెండున్నర లక్షల ఆస్తి నష్టం వాటిల్లిందని మొవ్వ ఫైర్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు తెలిపారు.

రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలి

ప్రజాశక్తి-అవనిగడ్డ: అవనిగడ్డకు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు ముక్కోటి ఏకాదశి సందర్భంగా తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని పలువురు ప్రముఖులతో కలిసి దర్శించుకున్నారు. మంగళవారం తెల్లవారు

జామున హైదరాబాద్కు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త దిలీప్, బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత భర్త వెంకటేశులతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెంది, రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని వేడుకొన్నట్లు శ్రీనివాస్ తెలిపారు.

వాక్తాన్ 2కె ర్యాలీకి సిపి ప్రారంభోత్సవం

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ ట్రాఫిక్ పోలీసులు, కంపానియన్‌షిప్ మెంబర్స్ ఆధ్వర్యాన నూతన సంవత్సరం -2026 సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మద్యం వద్దు- వేగం వద్దు - ప్రాణం ముద్దు అనే నినాధంతో ఇంధిరాగాంధి మున్సిపల్ స్టేడియం నుండి బెంజ్ సర్కిల్ వరకు 2కె వాక్తాన్ ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిదిగా నగర పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు హాజరయ్యారు. ఈసందర్భంగా సిపి మాట్లాడుతూ ట్రాఫిక్, పోలీసు సిబ్బంది రోడ్డు ప్రమాదాలను తగ్గించగలిగారని అన్నారు. 2024లో 454 మంది రోడ్డు ప్రమాదాలలో చనిపోగా, 2025లో 366 మంది చనిపోయారని, దాదాపు 88 మందిని రక్షించగలిగామని తెలిపారు. ముఖ్యంగా హెల్మెట్‌పై అవగాహన కల్పించడంతో 70 నుండి 80 శాతం మంది వాటిని వినియోగిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ డిసిపి షిరీన్ బేగం తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ భీమేశ్వర్‌కు అభినందనలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : డబ్ల్యుఎఫ్ఎస్ఎ వరల్డ్ ఫెడరేషన్ సొసైటీస్ ఆఫ్ ఎనస్తేషియాలజిస్ట్స్ మెంబెర్‌గా నియమితులైన డాక్టర్ ఎం.వి.భీమేశ్వర్‌ను ఐఎస్ఎ ఎపి పూర్వ అధ్యక్షులు డాక్టర్ ఉప్పులేటి తారకప్రసాద్ శాలువతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. డాక్టర్ భీమేశ్వర్ ఐఎస్ఎ జాతీయ కార్యదర్శిగాను, అధ్యక్షునిగాను పని చేసి పలు సేవలందించారని గుర్తుచేశారు. ఆయన సేవలను గుర్తించి వరల్డ్ ఫెడరేషన్ సొసైటీస్ ఆఫ్ ఎనస్తేషియాలజిస్ట్స్ వారు మెంబెర్‌గా నియమించారని తారకప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఆర్‌సిఎఫ్ చైర్మన్ డాక్టర్ ఎస్ఎస్‌సి చక్రరావు, ఐఎస్ఎ నేషనల్ పాస్ట్ ప్రెసిడెంట్ డాక్టర్ కె.ఆర్.ఎన్.ఠాగూర్, స్టేట్ పాస్ట్ ప్రెసిడెంట్ డాక్టర్ సూరిశెట్టి శ్రీనివాస్ పాల్గొని అభినందించారు.

కూటమి ప్రభుత్వంలో ప్రజలకు ఒరిగిందేమీలేదు : మల్లాది విష్ణు

ప్రజాశక్తి - విజయవాడ : టిడిపి కూటమి పాలనలో చేసేందుకు పనిలేక, తినేందుకు తిండిలేక ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారని వైసిపి సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో 2025లో ప్రజలకు ఒరిగిందేమీ లేదని పేర్కొన్నారు. మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన పథకాలను కొనసాగించటంతోపాటు మరిన్ని పథకాలు అందిస్తామంటూ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివద్ధిని గాలికి వదలివేసిందని విమర్శించారు. జిల్లాలోగానీ, వీఎంసీ పరిధిలోకానీ రోడ్లు అధ్వానంగా మారినప్పటికీ పట్టించుకోవటం లేదని, కేవలం గుంతలు పూడుస్తూ రహదారులను సుందరంగా తీర్చిదిద్దామంటూ అసత్యపు ప్రచారం చేస్తున్నారని అన్నారు. పశ్చిమ బైపాస్ పూర్తిచేయటంలో రాష్ట్రప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని పేర్కొన్నారు. విఎంసి కౌన్సిల్ తీర్మానాలు రద్దు చేస్తున్నారని విమర్శించారు. అతిసారతో పలువురు ప్రాణాలు కోల్పోవటం నగరానికే మాయని మచ్చగా మిగిలిందని పేర్కొన్నారు. ప్రతి సమస్యను సాధ్యమైనంత త్వరగా రాజకీయాలకు అతీతంగా పరిష్కరించాలని, నూతన సంవత్సరంలో ప్రతీ ఒక్కరికీ మంచి జరగాలని మల్లాది విష్ణు ఆకాంక్షించారు.

క్విజ్‌లో వివేకానంద విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - మైలవరం : ఇన్నో వికాస్-2025 సందర్భంగా నిర్వహించిన పోటీలలో స్థానిక వివేకానంద విద్యార్థులు మొదటి బహుమతి గెలుచుకున్నట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ ఎంవి శ్రీనివాస్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 29న నున్నలోని వికాస్ ఇంజనీరింగ్ కాలేజీలో పోటీలు నిర్వహించారు. ఈపోటీల్లో తొమ్మిదో తరగతి విద్యార్థి ఎస్ సాయి సహస్ర, ఇ.అనువర్శిని, టి శివ ప్రియ టీం మొదటి బహుమతిని గెలుచుకున్నారు. ఈ సందర్భంగా చెస్లో రాణించిన వీరిని పాఠశాల కరస్పాండెంట్ పి రాజారెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థినీ విద్యార్థులు అభినందించారు.

విద్యార్థికి విశ్రాంత ఉద్యోగుల సాయం

ప్రజాశక్తి - మైలవరం : స్థానిక విశ్రాంత ఉద్యోగులు ఎంబిబిఎస్ చదువుతున్న విద్యార్థికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మైలవరానికి చెందిన డి.నరేంద్ర ఎంబీబీఎస్ నాలుగో సంవత్సరం చదువుతున్నాడు. నరేంద్ర ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉండటంతో విశ్రాంత ఉద్యోగులు రూ.10 వేలు ఉన్నత చదువు నిమిత్తం విద్యార్థి తండ్రి బాబురావుకు మంగళవారం విశ్రాంత ఉద్యోగుల కార్యాలయంలో అందజేశారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు జెడ్.నాగిరెడ్డి పాల్గొన్నారు.

విఎంసి కమిషనర్ పర్యటన

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర మంగళవారం రాణిగారి తోట, కష్ణలంక, స్క్యూ బ్రిడ్జ్ ప్రాంతాల్లో పర్యటించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశికి తీసుకోవాల్సిన చర్యలను పర్యవేక్షించారు. కష్ణలంకలో అన్న క్యాంటీన్‌ను పరిశీలించారు. ఈపర్యటనలో అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాలకష్ణ నాయక్ పాల్గొన్నారు.

జంతు ప్రేమికులతో సమావేశం

ప్రజాశక్తి - విజయవాడ : వీధి కుక్కలకు ఏర్పాటు చేసిన ఆహార ప్రదేశం నిర్వహణకు జంతు ప్రేమికుల సహకారం అవసరమని విజయవాడ నగరపాలక సంస్థ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.అర్జునరావు అన్నారు. విఎంసి ప్రధాన కార్యాలయంలో ఆయన మంగళవారం జంతు ప్రేమికులతో సమావేశం నిర్వహించారు. నగరంలో ప్రతి సచివాలయానికి ఒక ప్రదేశాన్ని వీధి కుక్కలకు ఆహారం పెట్టు ప్రదేశం ఏర్పాటు చేశారని, ఈ 286 డాగ్ ఫీడింగ్ జోన్లకు జంతు ప్రేమికులను మాపింగ్ చేస్తున్నామని తెలిపారు. అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాల నాయక్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి. సోమశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

నున్న హైస్కూల్‌ను సందర్శించిన డిఇఒ

విజయవాడ రూరల్ : రాబోయే ఎస్ఎస్‌సి పబ్లిక్ పరీక్షల్లో 100 శాతం ఫలితాలు సాధించేందుకు 'డి' గ్రేడ్ విద్యార్థులపై ప్రత్యేక దష్టి సారించాలని ఎన్టీఆర్ జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ) ఎల్ చంద్రకళ ఉపాధ్యాయులను ఆదేశించారు. విజయవాడ రూరల్ మండలం నున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను డీఈఓ చంద్రకళ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం సూరపనేని రవి ప్రసాద్, ఫస్ట్ ఇన్‌ఛార్జ్ గోపీనాథ్, స్టాఫ్ సెక్రటరీ పి నాగేశ్వరరావు, ఎస్ఎంసి చైర్మన్ జి కుమార్, పాత విద్యార్థుల సంఘం ప్రతినిధి నారెడ్ల సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

హుస్సేన్‌కు డిఇఒ అభినందన

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఎన్టీఆర్ జిల్లా లిప్ క్రికెట్ టోర్నమెంట్లో ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనడానికి ఎంపికైన ఎంకే బేగ్ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్ భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు మైనం హుస్సేను డిఇఓ చంద్రకళ అభినందించారు. ఇటీవల లక్కిరెడ్డి బాల్రెడ్డి స్టేడియంలో జరిగిన క్రికెట్ పోటీల్లో విజయవాడ నార్త్ టీము తరుపున హుస్సేన్ పాల్గొన్నారు. ఇంకా ఉపాధ్యాయులు దుర్గా ప్రసాదు, కోటయ్య, కాటమరాజు కూడా రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారు.

రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌తో 'వికాస్' ఒప్పందం

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : ఇంజనీరింగ్ కళాశాలలో ఎస్‌డిజి ఎక్స్పో ఇన్నో వికాస్ 2కె-25 ప్రాజెక్టు ప్రదర్శనలో భాగంగా సస్టైనబుల్ డెవలప్మెంట్ గోల్స్‌కు సంబంధించి 8 ఉన్నత పాఠశాలల విద్యార్థులు, వ్యవసాయ, పాలిటెక్నిక్ విద్యార్థులు 65 నూతన ఆవిష్కరణలను ప్రదర్శించారు. విశ్వశాంతి స్కూల్ ఉయ్యూరు, మల్లికార్జున స్కూల్ గన్నవరం, జడ్పీ హైస్కూల్ కొండపల్లి, వికాస్ టెక్నో స్కూల్స్ తదితర పాఠశాలల నుంచి 110 మంది పాల్గొన్నారు. విశిష్ట అతిథిగా డైరెక్టర్ పరితోష్ శర్మ హాజరై వేస్ట్ మేనేజ్మెంట్ గురించి వివరించారు. ముఖ్య అతిథి జీ కష్ణన్, సీఈవో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ మాట్లాడుతూ స్టార్టప్ కంపెనీలుగా తీర్చిదిద్దుటకు సహకరిస్తామని తెలిపారు. పూర్వ విద్యార్థి వాసవి.. అటోస్ కంపెనీలో ప్రాజెక్ట్ అసోసియేట్ గా చేస్తున్నానని చెప్పారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సంస్థ తమ కళాశాలతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుందని చైర్మన్ నారెడ్ల నర్సిరెడ్డి, డైరెక్టర్ నారెడ్ల కీర్తి తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ పరమేశ్వర రావు, కన్వీనర్లు డాక్టర్ పవన్ సాయి, డాక్టర్ ఆనందబాబు పాల్గొన్నారు.

ఉన్నావ్ కేసులో సుప్రీంకోర్టు స్టే హర్షణీయం

విజయవాడ : ఉన్నావ్ ఘటన కేసులో జైలు శిక్ష పడిన వ్యక్తికి హైకోర్టు ఇచ్చిన బెయిల్ తీర్పును నిరాకరిస్తూ సుప్రీంకోర్టు స్టే ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెన్మెత్స దుర్గాభవాని ఒక ప్రకటనలో తెలిపారు. ఉన్నావ్ కేసులో దోషిగా తేలిన మాజీ ఎమ్మెల్యే కుల్దీప్ సింగ్ సెంగార్‌కు విధించిన శిక్ష బెయిల్ అమలును నిలిపివేస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం హర్షణీయమని పేర్కొన్నారు.

దుర్గమ్మ సన్నిధిలో అనిల్ రావిపూడి

ప్రజాశక్తి- విజయవాడ సిటీ : విజయవాడ కనకదుర్గమ్మను ప్రముఖ సినీ దర్శకుడు అనిల్ రావిపూడి మంగళవారం దర్శించుకున్నారు. ఇంద్రకీలాద్రిపై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆయనకు అమ్మవారి శేష వస్త్రం, ప్రసాదాలు అందజేశారు.

లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించాలి

ప్రజాశక్తి - తిరువూరు : రిటైర్డ్ ఉద్యోగులు 2026 సంవత్సరానికి జీవన ధ్రువ పత్రాలు (లైఫ్ సర్టిఫికెట్స్) సమర్పించాలని తిరువూరు ఉప ఖజానా అధికారి ఏ.చక్రవర్తి కోరారు. ధ్రువపత్రాల స్వీకరణకు జనవరి నుండి కార్యాలయంలో ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ పుస్తకం, పెన్షన్ పుస్తకం, చరవాణి తీసు కుని రావాలని కోరారు. పోస్ట్ ఆఫీస్ లేదా ఆన్లైన్ లో కూడా సమర్పించవచ్చని పేర్కొన్నారు.

ఠాగూర్ గ్రంథాలయం సందర్శన

విజయవాడ : శిక్షణ ఫౌండేషన్, డెల్ కంపెనీ ఆధ్వర్యంలో విజయవాడ ఠాగూర్ పౌర గ్రంథాలయ శాఖకు ఇచ్చిన కంప్యూటర్లు, టెలివిజన్, ఆండ్రాయిడ్ ఫోన్‌ను మంగళవారం బెంగళూరు నుంచి వచ్చిన శిక్షణ ఫౌండేషన్ ప్రతినిధి చల్లపల్లి లక్ష్మీ కిరణ్మయి పరిశీలించారు. విద్యార్థులు వీటిని ఉపయోగించుకుని డిజిటల్ స్కిల్స్‌ని డెవలప్ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శిక్షణ ఫౌండేషన్ డిఐసి ప్రాజెక్ట్ మేనేజర్ స్వాతి, ఐ రాజారావు, గ్రంథాలయ అధికారి కే రమాదేవి, సిబ్బంది వై ధనలక్ష్మి, ఎం వెంకటేశ్వర్లు, పి ఫణి బాబు పాల్గొన్నారు.

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - కంచికచర్ల : ప్రజాశక్తి నూతన సంవత్సరం క్యాలెండర్‌ను నందిగామ రూరల్ సిఐ డి చవాన్ మంగళవారం ఆవిష్కరించారు. స్థానిక సర్కిల్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో విలేకరి ఎల్.నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని తక్కెళ్ళపాడులో జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని పౌండేషన్ చైర్మన్ తొండపు దశరథ జనార్ధన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ శిబిరంలో మొత్తం 390 మందికి వైద్య సేవలు అందించారు. 265 మంది కంటి వైద్య సేవలు పొందగా, 139 మందికి కళ్లజోళ్లు అవసరమని గుర్తించారు. వీరికి త్వరలో జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా కళ్ళజోడులు అందిస్తామని జనార్ధన్ తెలిపారు. కళ్ల మందగించి శుక్లకాలు ఉన్న వారు 61 మంది, పొరలు ఉన్నవారు 9 మందికి త్వరలో శంకర్ నేత్రా చికిత్సలయం విజయవాడ వారి వద్ద ఆపరేషన్లు నిర్వహణకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఫౌండేషన్ కోఆర్డినేటర్ కట్టా వెంకట నరసింహారావు, గ్రామ సర్పంచ్ కస్తూర్తి శ్రీనివాసరావు, పోచంపల్లి పిఎసిఎస్ చైర్పర్సన్ ముల్లంగి రామకష్ణారెడ్డి, కష్ణ ఫార్మర్స్ కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులు వై.గోపీచంద్, టిడిపి గ్రామ అధ్యక్షుడు వాసు రామ్ పాల్గొన్నారు.

కార్మికులకు అండగా సిఐటియు నిరంతర పోరాటం

- మహాసభ జయప్రదానికి విస్తృత ప్రచారం • మోటారు బైక్ ర్యాలీలు, కార్మిక సమీకరణ, శ్రమకవనం నిర్వహణ
- ప్రజాశక్తితో సిఐటియు కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి మాదల వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

ఈ నెల 31 నుంచి జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో నిర్వహిస్తున్న సిఐటియు అఖిలభారత మహాసభను జయప్రదం చేయడానికి విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నామని యూనియన్ కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి మాదల వెంకటేశ్వరరావు తెలిపారు. జనవరి 4న జరిగే బహిరంగ సభకు కార్మికులను సమీకరిస్తున్నట్లు చెప్పారు. మహాసభను పురస్కరించుకొని ఆయన ప్రజాశక్తికి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. దీనిలో భాగంగానే మండల కేంద్రాల్లో ర్యాలీలు, ఫ్యాక్టరీల గేట్‌ల వద్ద, కార్మికవాడల్లో మీటింగ్‌లు, కరపత్రాలు పంపిణీ, శ్రామికోత్సవ్ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇటీవల కాలంలో కార్మిక సమస్యలపై జిల్లాలో పలు ఆందోళన పోరాటాలను నిర్వహించామని అన్నారు.

ప్రశ్న: మహాసభ సన్నాహక కార్యక్రమాలు ఎప్పుడు ప్రారంభించారు?

జ: డిసెంబర్ 15న జెండాలు ఆవిష్కరించాం. పరిశ్రమల వద్ద కార్యకర్తలు ఇళ్ల పైన, భవన నిర్మాణ కార్మికులు అడ్డాలు, ముఠా కార్మికుల కేంద్రాలు, ఆటో, టాక్సీ స్టాండ్‌ల వద్ద జెండాలు ఎగుర వేశారు. మండల కేంద్రాల్లో పోస్టర్‌లు ఆవిష్కరించి, పలు ప్రాంతాల్లో వాల్ పోస్టర్‌లను అంటించారు. పారిశ్రామిక క్లస్టర్‌లు, కార్మిక కేంద్రాల్లో కరపత్రాల విస్తృతంగా పంపిణీ చేశారు. అడ్డాలు, స్టాండ్‌లు, స్కీం వర్కర్ల కేంద్రాల్లో విస్తృత సమావేశాలు నిర్వహించారు. పారిశ్రామిక కేంద్రాల్లో మైక్ ద్వారా ప్రచారం నిర్వహించాం. గ్రామ పంచాయతీ, మున్సిపల్ కార్యాలయాల వద్ద గ్రూపు మీటింగ్‌లు ఏర్పాటు చేశాం. పారిశ్రామిక క్లస్టర్‌లు అడ్డాలు, మండల కేంద్రాలు, మున్సిపల్ కేంద్రాల్లో బైక్ ర్యాలీ, ర్యాలీలు నిర్వహించడం జరిగింది. జనవరి నాలుగో తేదీన బహిరంగ సభ, ర్యాలీకి సమీకరణ చేస్తున్నాం. గుడివాడ, బంటుమిల్లిల ఉత్సాహ వాతావరణంలో శ్రామికోత్సవ్ నిర్వహించాం. బందరు, యనమలకుదురులో నిర్వహిస్తున్నాం. శ్రామికోత్సవ్‌లో శ్రమ ప్రాధాన్యతను తెలియజెప్పేలా ప్రదర్శిస్తున్న గేయలు, నాట్యం, కోలాటం తదితర సాంస్కృతిక ప్రదర్శనలు కార్మికులను ఆకట్టుకుంటున్నాయి.

ప్రశ్న: సంఘిటిత, అసంఘటిత కార్మికులు ఎటువంటి సమస్యలు ఎదుర్కొంటున్నారు?

జ : ఈజ్‌ఆఫ్ డూయింగ్ బిజినెస్, స్కీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ల పేరుతో ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయి. కార్మిక చట్టాలను కోడ్‌లుగా మార్చేశాయి. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేశాయి. ఈ నేపథ్యంలోనే జిల్లాలో సంఘటిత, అసంఘిత రంగంలోని కార్మికుల సమస్యలపై సిఐటియు విస్తృత పోరాటాలు నిర్వహించింది. మూడేళ్ల కాలంలో జిల్లాలో 34 మంది భవన కార్మికులు ప్రమాదాల్లో మరణించారు. వారికి ప్రభుత్వ సాయం అందలేదు. స్థానికంగా ఆందోళనలు నిర్వహించి భవన యజమానులతో ఒక్కో కార్మిక కుటుంబానికి రూ.3 లక్షల నుంచి రూ.6 లక్షల చొప్పున మొత్తం రూ.కోటి 30 లక్షలు పరిహారం ఇప్పించాం. మచిలీపట్నం పోర్టు నిర్మాణ పనులను సబ్ లీజ్‌కు తీసుకున్న ఊర్మిళ కన్‌స్ట్రక్షన్ సంస్థ ఛతీజ్‌గఢ్, ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్, ఒరిస్సా పశ్చిమ బెంగాల్, జార్ఖండ్ రాష్ట్రాల నుంచి వచ్చిన 26 మంది రవాణా కార్మికులకు ఆరు నెలలు వేతనాలను పెండింగ్ పెట్టింది. కార్మికులను నిర్బంధించి పనులు చేయించేందుకు పూనుకుంది. కార్మికుల సమాచారంతో సిఐటియు ఐదు రోజులు పనులు నిలిపివేయించింది. ఈ పోరాట ఫలితంగా ఒకొక్క కార్మికునికి నెలకు రూ.21 వేల చొప్పన ఆరు నెలలకు రూ.1.26 లక్షలు వేతనాన్ని ఇప్పించింది. 26 మంది కార్మికులకు కాంట్రాక్టు సంస్థ రూ.32 లక్షల 76 వేలు చెల్లించింది. ఆటో కార్మికులను ఐక్యం చేసి ఆందోళన పోరాటాలు నిర్వహించడంతో జిల్లా కేంద్రం మచిలీపట్నంలో సిఎన్‌జి ఫిల్లింగ్ స్టేషన్ ఏర్పాటైంది. ముస్తాబాద్ రిలయన్స్ గోడౌన్‌లో పని చేస్తున్న 350 మంది కార్మికులకు రెండు నెలలు జీతాలు చెల్లించకుండా ముందస్తు సమాచారం నోటీసులు ఇవ్వకుండానే తొలగించారు. సిఐటియు నాయకత్వంలో 28 రోజులు గేటు వద్ద కార్మికులు నిరసన దీక్షలు నిర్వహించారు. అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ (ఎసిఎల్) వద్ద చర్చలు జరిపారు. రావాల్సిన బకాయిలు వేతనాలతో పాటు, అదనంగా ఒక నెల రోజులు వేతనాన్ని సాధించుకున్నారు. సూరంపల్లి పారిశ్రామిక వాడల్లో ప్రమాదానికి గురైన మహిళకు ఆందోళన నిర్వహించి రూ.5 లక్షలు పరిహారం ఇప్పించాం. ఆందోళన పోరాటాల అనంతరం సుధీర్ టంబర్ డిపోలో కార్మికులకు వేతన ఒప్పందం జరిగింది. ఘంటసాల మండలం దాలిపర్రులో ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుని కుటుంబానికి గ్రామ పంచాయతీ ద్వారా రూ.4 లక్షలు పరిహారం అందింది. అంగన్‌వాడీ, ఆశ, మిడ్‌డే మీల్స్, మున్సిపల్, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, విఆర్‌ఎ, గ్రామ పంచాయతీ కార్మికులు, సిపిఎస్ ఉద్యోగులు తదితర కార్మిక ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఈ కాలంలో ఆందోళన పోరాటాలను నిర్వహించాం.

మహాసభ జయప్రదం కోరుతూ బైక్ ర్యాలీలు

ప్రజాశక్తి - మైలవరం, ఇబ్రహీంపట్నం, వీరులపాడు, చల్లపల్లి, విజయవాడ అర్బన్ : సిఐటియు అఖిలభారత మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం ఎన్‌టిఆర్ జిల్లాలో పలుచోట్ల బైక్ ర్యాలీలు నిర్వహించారు. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మైలవరంలోని సిఐటియు కార్యాలయం నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ సుధాకర్, ప్రజా సంఘాల నాయకులు మాదు శ్రీనివాసరావు, వజ్రాల వెంకటరెడ్డి రావుల సుబ్బారావు, లంకా వెంకటేశ్వరరావు, సురేష్, ఇసాక్, తిరుపతిరావు, బాబురావు పాల్గొన్నారు.

కొండపల్లి ఇండస్ట్రియల్ ఏరియాలో

ఇబ్రహీంపట్నం మండలం కొండపల్లి ఇండస్ట్రియల్ ఏరియాలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని సిఐటియు ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి మహేష్ జండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి ఇండస్ట్రియల్ వర్కర్స్ అండ్ డ్రైవర్స్ యూనియన్ (సిఐటియు) ఉపాధ్యక్షులు గోపాలకష్ణ రాజు, రంగబాబు బాల రాంబాబు స్వామి, భాస్కర్, బిపిసి ఆయిల్ యూనియన్ ప్రెసిడెంట్ టి.శివకష్ణ బిపిసి గ్యాస్ యూనియన్ ప్రెసిడెంట్ జి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

వీరులపాడులో ప్రజాసంఘాల ఆధ్వర్యాన సిఐటియు అఖిల భారత మహాసభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఎపి వ్యవసాయ కార్మిక సంఘం యన్టీఆర్ జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్, కౌలు రైతు సంఘం మండల కార్యదర్శి చాట్ల రవి, రైతు సంఘం నాయకులు వట్టి కొండ పార్థసారథి, రమేష్ కోడూరు పిచ్చేశ్వరావు, బాణావత్ రాము, రఘుపతి, గడ్డం ప్రభాకర్ పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరణ

చల్లపల్లిలో సిఐటియు కార్యాలయంలో సిఐటియు అఖిలభారత మహాసభ కరపత్రాలను ప్రజా సంఘాల నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐటీయూ చల్లపల్లి మండల కన్వీనర్ మహమ్మద్ కరీముల్లా మాట్లాడుతూ జనవరి 3న సాయంత్రం ఐదు గంటలకు విశాఖపట్నంకు బస్సు బయలుదేరుతుందని, బహిరంగ సభకు వచ్చే కార్మికులు, ప్రజా సంఘాల నాయకులు స్థానిక కార్యాలయానికి చేరుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై నరసింహారావు, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి యద్దనపూడి మధు, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వాకా రామచంద్రరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శీలం నారాయణరావు, ఘంటసాల మండలం కౌలు రైతు కార్యదర్శి మేడంకి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

విజయవాడ అర్బన్ : సిఐటియు ప్రచార జాత ఆటోనగర్, పటమట మీ సేవ, రామలింగేశ్వర్ నగర్, రాణి గారి తోట, కృష్ణలంక, మొగల్రాజపురం ప్రాంతాలలో మంగళవారం జరిగింది. సిఐటియు విజయవాడ తూర్పు సిటీ నాయకులు వి.బి.రాజు, ఎన్.నాగేశ్వరరావు, పి.కృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆసియాలో అతిపెద్ద కార్మికుల ఇండస్ట్రియల్ ప్రాంతమైన విజయవాడ ఆటోనగర్ అభివద్ధికి నోచుకోలేదన్నారు. ఆటోనగర్ వీధిలో చెత్త ఎత్తే నాథుడే లేడన్నారు. ఆటోనగర్ కార్మికులు తాగునీటిని కొనుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఏ కార్మికుడికైనా ప్రమాదం జరిగితే సరైన ఆస్పత్రి సౌకర్యంలేదన్నారు. వర్షాలు పడితే ఆటోనగర్ రోడ్లు చెరువులను తలపిస్తాయన్నారు. ఇందుకు కారణం పాలకులేనని విమర్శించారు. కార్మికుల హక్కులను కాపాడుకునేందుకు, ఆటోనగర్ అభివద్ధికి సిఐటియు నిర్వహించే పోరాటాల్లో భాగస్వాములు కావాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు తూర్పు సిటీ నాయకులు వి.గురుమూర్తి, టీ.చంద్రశేఖర్, కె.రమణ, రవీంద్ర, ఏడుకొండలు, జీకే.ప్రసాద్, ఆదాం, కోటిరెడ్డి, బాలు, శ్రీను, పాల్గొన్నారు.

కొండపల్లిలో

మైలవరంలో..

విజయవాడలో జాతా

వీరులపాడులో..

చల్లపల్లిలో

వృద్ధులకు పండ్లు పంపిణీ

ప్రజాశక్తి - గుడివాడ : పేదలను అదుకోవలనే ఉద్దేశ్యంతో స్థానిక ఏలూరురోడ్డులోని మౌంట్ కార్మెల్ చర్చి సభ్యులు నూతనంగా ఏర్పాటు చేసిన క్రైస్ట్ కేర్ హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటి ద్వార సేవ కార్యక్రమాలు నిర్వ హించడం అభినందనీ యమని దాసు మోహనరావు అన్నారు. మంగళవారం స్థానిక బేతవోలులోని శాంతి వృద్దుల అశ్రమంలోని వృద్దులకు దుస్తులు, దుప్పట్లు, పండ్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు సేవ చేయాలనే ఉద్దేశ్యంతో సొసైటి ఏర్పాటు చేసి పేదలను ఆదుకోవడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రెసిడెంట్ రావూరి రాజు, సెక్రటరీ గంటా విన్‌సెంట్, ట్రెజరర్ కంచర్ల మహేష్, సభ్యులు చొప్పల జ్యోషి, సిగవరపు జోషఫ్, వంశీ, శివాజీ, పాల్గొన్నారు.

3డి ముద్రణపై శిక్షణ

ప్రజాశక్తి-బంటుమిల్లి : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న 3డి మానియేటర్ ప్రింటింగ్ (త్రీ డి సూక్ష్మ వస్తు ముద్రణ) వర్క్‌షాప్ మంగళవారంతో ముగిసింది. హైదరాబాదులోని గ్లోసరి ప్రవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో హర్ష శివమణి విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.జగన్ మోహన రావు మాట్లాడుతూ.. విద్యార్థులు అంది వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకుని భవిష్యత్తులో ఉన్నత విద్య అవకాశాలు అందుకోవాలని తెలిపారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ శిక్షణలో కంప్యూటర్ శాఖాధిపతి డాక్టర్ కె.సత్య రాజేష్, వైస్ ప్రిన్సిపాల్ బండి దేవ జయరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

ప్రజాశక్తి-గన్నవరం : నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని గన్నవరం డిఎస్పీ చలసాని శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజలు బాధ్యతాయుతంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని ఆయన కోరారు. శాంతిభద్రతలు కాపాడటానికి పోలీసులు విస్తత చర్యలు తీసుకుంటున్నారని, డిసెంబర్ 31 సాయంత్రం నుంచి గస్తీలు, పికెటింగ్, ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని, బహిరంగ ప్రదేశాల్లో కేక్ లు కట్ చేయడం, అశ్లీల నత్యాలు, మందుగుండు సామాను కాల్చడం, సైలెన్సర్ తీసిన వాహనాల డ్రైవింగ్, రేసింగ్, ట్రిపుల్ రైడింగ్పైపై కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. ప్రజలు అందరు ఈ నియమాలు పాటించి ప్రశాంత వాతావరణం నకు సహకరించాలి అని కోరారు.

రెవెన్యూ క్లినిక్‌తో సమస్యలకు పరిష్కారం : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం ద్వారా జిల్లాలో రెవెన్యూ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తెలిపారు. మంగళవారం సీసీఎల్‌ఏ ముఖ్య కార్యదర్శి జి.జయలక్ష్మి అమరావతి రాష్ట్ర సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ, పాత పత్రాల డిజిటలైజేషన్, రెవెన్యూ క్లినిక్ తదితర రెవెన్యూ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ నుంచి జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్... జిల్లాలో నిర్వహిస్తున్న రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం గురించి వివరించారు. కలెక్టరేట్లో సోమవారం 5 కౌంటర్లు ఏర్పాటు చేశామని, అందులో దరఖాస్తుల పరిశీలన, సలహా సూచనల విభాగం, 22-ఏ సమస్యలు, భూసేకరణ సంబంధిత సమస్యలు, ఆర్‌ఓఆర్ పట్టాదారు పాసుపుస్తకాలు, సుమోటో అడంగల్ కరెక్షన్ సంబంధిత సమస్యలు, రీ సర్వే, విస్తీర్ణం తేడా, జాయింట్ ల్యాండ్ పార్సల్ మ్యాప్ (ఎల్పిఎం) సంబంధిత సమస్యలు, ఇతర రెవెన్యూ సమస్యల విభాగాలతో కౌంటర్లు ఏర్పాటు చేసి ప్రజల నుంచి పలు అర్జీలు స్వీకరించి వాటిలో కొన్నిటిని పరిష్కరించినట్లు తెలిపారు. రానున్న కాలంలో కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా నిర్వహించి ప్రజల రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కషి చేస్తామని తెలిపారు.

ఘంటసాల గానామృతం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు 103వ జయంతి సందర్భంగా స్థానిక స్వరమాధురి ఆర్కెస్ట్రా అండ్ ఈవెంట్స్ మీసాల బాబ్జి ఆధ్వర్యంలో సోమవారం రాత్రి ఉక్కు కళావేదిక ఎదురుగా ఘంటసాల గానామృత కార్యక్రమం సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించించారు. తొలుత జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన కార్యక్రమం ఘంటసాల అభిమానులను కళాకారులను అలరించింది. కార్యక్రమంలో మీసాల బాబ్జి (జూనియర్ ఘంటసాల), పలువురు గాయని గాయకులు పాల్గొన్నారు. అనంతరం ట్రస్ట్ ఆధ్వర్యంలో గాయని గాయకులను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో గాయనీ గాయకులు మాధవి, ఝాన్సీ, రమేషా, రవి వర్మ, నంబూరు చలపతిరావు, సోమయ్య, చిన్నికృష్ణ, రామకోటి, ఖాదర్ బాబు నగర ప్రముఖులు కె.మోహన్ బాబు, అమర్నాథ్, విజయ భాస్కర్, వైవి రావు, తుమ్మల ప్రభాకర్, సరికొండ నరసింహారాజు, బత్తుల బ్రహ్మయ్య, పర్స శ్రీనివాసరావు పాల్గొన్నారు.

శ్రీరంగస్వామి ఆలయంలో తాతయ్య పూజలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలోని శ్రీ రంగస్వామి దేవాలయంలో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మంగళవారం పూజలు నిర్వహించారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా తాతయ్యతోపాటు మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు, శ్రీరాం జయరాం, రూరల్ డీసీపీ లక్ష్మీనారాయణ, సీఐ వెంకటేశ్వరరావు, ఎస్ఐ రాజు తదితరులు పూజలు చేశారు. 13వ వార్డు కౌన్సిలర్ కాటగాని నరసింహారావు పాల్గొన్నారు.

రేషన్ డీలర్‌పై ఫిర్యాదు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: సీతారామపురం రేషన్ డీలర్‌పై 6వ వార్డ్ కౌన్సిలర్, వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు మంగళవారం తహశీల్దారు మనోహర్‌కు ఫిర్యాదు చేశారు. వార్డు మహిళలు గత రెండు నెలలుగా డీలర్ సరిగా స్పందించడంలేదని చెబుతున్నారు.

సొసైటీ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ఏపీఎస్ ఆర్‌టిసి ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో కో-ఆపరేటివ్ సొసైటీ నూతన సంవత్సర 2026 క్యాలెండర్, డైరీని జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), కేడీసీసీ చైర్మన్ నెట్టెం రఘురాం వేర్వేరుగా మంగళవారం ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో యూనియన్ నాయకులు కళ్ళాణం కష్టారావు, పసుపులేటి శ్రీనివాసరావు, చిలక నాగేశ్వరరావు పాల్గొన్నారు.

బిసి బాలికల హాస్టల్ తనిఖీ

ప్రజాశక్తి- నందిగామ : స్థానిక బిసి లేడీస్ హాస్టల్‌ను నందిగామ సబ్ కోర్టు జడ్జి సత్య లక్ష్మీ ప్రసన్న మంగళవారం తనిఖీ చేశారు. నందిగామ మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో నందిగామ పట్టణ నెహ్రూ నగర్ బీసీ వెల్ఫేర్ బాలికల వసతి గృహంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నందిగామ సీనియర్ సివిల్ జడ్జి వి.సత్య లక్ష్మి ప్రసన్న హాజరయ్యారు. హాస్టల్ వార్డెన్ సుజాత, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అద్దంకి మణిబాబు, బార్ ట్రెజరర్ మాడుగుల స్టాలిన్ బాబు, పాల్గొన్నారు.

శ్రీరాం సుబ్బారావుకు సత్కారం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ఇటీవల ఏపి బులియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లా తరపున 75 ఏళ్లుగా బంగారం వ్యాపార రంగంలో నిరంతర సేవలందించినందుకుగాను "స్టార్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్" అవార్డు అందుకున్న షరాబు వర్తక సంఘం అధ్యక్షుడు, జగ్గయ్యపేట మాజీ మున్సిపల్ చైర్మన్, ప్రముఖ బంగారం వ్యాపారవేత్త శ్రీరామ్ సుబ్బారావును మంగళవారం కెడిసిసిబి చైర్మన్, మాజీ మంత్రి నెట్టెం రఘురాం సత్కరించారు. పట్టణ ప్రముఖులతో కలిసి నెట్టెం రఘురాం, నెట్టెం స్వర్ణ కుమారి ఘనంగా సత్కరించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు నెట్టెం శివరాం పాల్గొన్నారు.

మట్టి లిఫ్ట్ అండ్ కటింగ్ మిషన్ వర్కర్స్ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : మట్టి లిఫ్ట్ అండ్ కటింగ్ మిషన్ వర్కర్స్ యూనియన్ ఐదో మహాసభ మంగళవారం కొత్తపేట హనుమంతరావు శ్రామిక భవన్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సిహెచ్ బాబురావు, దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ మట్టి కార్మికులకు అండగా ఉంటామని స్పష్టం చేశారు. పని ప్రదేశాల్లో ప్రమాదాలు సంభవించి కార్మికులు ఎంతో మంది కార్మికులు మరణిస్తున్నారని, వారి కుటుంబ సభ్యుల పక్షాన నిలిచి బాధితులకు నష్ట పరిహారం అందించిన సంఘటనలు అనేకం ఉన్నాయని గుర్తు చేశారు. మట్టి కార్మికులు, వడ్డెర కులస్తులు ప్రమాద బీమా కలిగి ఉండాలన్నారు. అసంఘటిత రంగ కార్మికులకు భద్రత లభించడం లేదన్నారు. విశాఖలో జరిగే సిఐటియు అఖిలభారత మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మట్టి లిఫ్టింగ్ అండ్ కటింగ్ మిషన్ వర్కర్స్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గ అధ్యక్ష కార్యదర్శులుగా సూర కనకారావు, శివరాత్రి లింగయ్య, ఉపాధ్యక్షులుగా సూర శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శిగా గొలుసుల రాజు, కోశాధికారిగా వల్లపు నాగరాజు, గౌరవాధ్యక్షులుగా కుంచం ప్రసాదు, కే సూరిబాబు, కమిటీ సభ్యులుగా సూర వెంకట్రావు, ఆలకుంట శ్రీను, పల్లపు వీరభద్ర, దుండగుల కృష్ణ, వరికుప్పల నాగరాజు ఎన్నికయ్యారు. సిఐటియు పశ్చిమ సిటీ ప్రధాన కార్యదర్శి ఐవి నారాయణ, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నేతలు కే శంకర్, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి : డివైఇఒ

ప్రజాశక్తి - తిరువూరు : గంజాయి లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ విలువైన జీవితాన్ని కుటుంబసభ్యులతో గడపాలని ఇన్‌ఛార్జ్ ఉప విద్యాశాఖ అధికారి (డివైఈఓ), మండల విద్యాశాఖ అధికారి ఎ.శ్యామసుందరరావు యువతకు, విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. యుటిఎఫ్ రూపొందించిన భావి భారత పౌరులను గంజాయి బారి నుండి కాపాడుకుందాం కరపత్రాలను ఆయన తిరువూరులోని తన కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో యూటిఎఫ్ నాయకులు ఎం.శ్రీనివాస్, ఎన్.ముత్తయ్య, ఎన్. వెంకటేశ్వర్లు, ఈ.వి. భరత కుమారి, ఎన్.ఉషారాణి, పి.వెంకటస్వామి, పి.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

బ్యాంక్ ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి-గంపలగూడెం: యునైటెడ్ ఫోర్మ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్ (యుఎఫ్‌బియు) ఆధ్వర్యాన మంగళవారం బ్యాంక్ ఉద్యోగులు నిరసన తెలిపారు. ఎస్‌బిఐ రీజినల్ సెక్రటరీ బి.ఎల్ హెచ్ ప్రసాద్ ఆధ్వర్యంలో తిరువూరు స్టేట్ బ్యాంక్ ముందు వివిధ బ్యాంకుల ఉద్యోగులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ, వారానికి 5 రోజులు మాత్రమే పని దినాలు అమలు చేయాలని, కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, వివిధ స్థాయిల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తిరువూరు స్టేట్ బ్యాంక్ మెయిన్ బ్రాంచ్, రాజుపేట స్టేట్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సప్తగిరి బ్యాంక్, రూరల్ వైశ్య బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

కృత్రిమ మేధపై అతిగా ఆధారపడొద్దు

- ఆరిగో సాఫ్ట్‌వేర్ టెక్నాలజీస్ ప్రతినిధి సునీల్ కుమార్

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : కృత్రిమ మేధను వాడుకునే క్రమంలో ఆ నూతన సాంకేతికత వల్ల మానవమేధ మందకొడిగా మారకుండా అప్రమత్తంగా ఉండాలని ఆరిగో సాఫ్ట్‌వేర్ టెక్నాలజీస్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్ (బెంగళూరు) వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ఉప్పల సునీల్ కుమార్ అన్నారు. మంగళవారం విజయవాడ పి.బి. సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పరిణామాలపై ఆయన మాట్లాడుతూ ఎఐ అప్లికేషన్లపై అతిగా ఆధారపడకుండా జాగ్రత్త వహించాలన్నారు. విద్యార్థులు తమ సజనాత్మక, విమర్శనాత్మక ఆలోచనా సామర్థ్యాలను కాపాడుకో వాలన్నారు. ప్రస్తుతం ప్రపంచం ఆర్టిఫిషియల్ నేరో ఇంటెలిజెన్స్ నుండి ఆర్టిఫిషియల్ జనరల్ ఇంటెలిజెన్స్‌కు మారుతోందన్నారు. ఆర్టిఫిషియల్ సూపర్ ఇంటెలిజెన్స్‌ను సాధించడానికి మరింత సమయం పడుతుందన్నారు. డిజిటల్ గోప్యత, డేటా రక్షణ చట్టాలను నవీకరించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు ప్రాజెక్ట్ ఆధారిత సాంకేతిక అభ్యాసం, లాజికల్, డీబగ్గింగ్ నైపుణ్యాలు, కమ్యూనికేషన్ సామర్థ్యాలు, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలన్నారు. ప్రిన్సిపల్ డా. మేకా రమేశ్, డీన్ ఆచార్య రాజేశ్ సి. జంపాల ఈ సందర్భంగా సునీల్ కుమార్‌ను సత్కరించారు.

సూపర్ సిక్స్ సూపర్ సక్సెస్

ఎంపి కేశినేని

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఏడాదిన్నర కాలంలో ఎన్డీయే కూటమి ఎన్నో విజయాలు సాధించిందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, ఎన్టీఆర్ జిల్లా టిడిపి అధ్యక్షురాలు గద్దె అనురాధ, జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నుబోయిన చిట్టిబాబు అన్నారు. మంగళవారం గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీ కేశినేని మాట్లాడుతూ ఎన్డీయే కూటమి ప్రభుత్వం సూపర్ 6 పథకాలు సూపర్ హిట్ చేసి చూపించిందన్నారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వం, ప్రజా ప్రభుత్వం అనే పలకరింపు, అభినందనలు ప్రజలు నంచి వస్తున్నాయన్నారు.

కొట్టాయోత్సవం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని బంగారపు కొట్ల సెంటర్ సమీపంలో గల గణపతి ఆలయంలో మంగళవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా కొట్టాయోత్సవం నిర్వహించారు. పట్టణంలోని వివిధ వైష్ణవ ఆలయాల ఉత్సవమూర్తులను ఊరేగింపుగా గణపతి ఆలయానికి తీసుకువచ్చారు. అనంతరం నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. ఈకార్యక్రమంలో ఎంఎల్ఏ శ్రీరామ్ రాజగోపాల్ పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములులో ఎంబిఎ సదస్సు

ప్రజాశక్తి- విజయవాడ సిటీ : వన్‌టౌన్‌లోని పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ఎంబీఏ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం ఫ్రెషర్స్‌కు అవసరమైన నియామక అర్హతలు అనే అంశంపై అతిథి ఉపన్యాస చేశారు. కళాశాల ఎంబీఏ విభాగానికి చెందిన ఆలుమ్ని సి.దీపక్ శరత్ చైతన్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంబీఏ మొదటి సంవత్సరం విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పరిశ్రమలో అవసరమైన నైపుణ్యాలపై అవగాహన పొందారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. శరవణ కుమార్, ఎంబీఏ విభాగాధిపతి వి.చంద్రశేఖర రావు పాల్గొన్నారు.

ఘనంగా ముక్కోటి వేడుకలు

మచిలీపట్నం అర్బన్ : ముక్కోటి ఏకాదశి ఉత్తర ద్వార దర్శనం కోసం భక్తులు మచిలీపట్నంలోని పలు దేవాలయాల్లో భగవంతుని దర్శించుకున్నారు. గొడుగు పేట వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఉత్తర ద్వారం నుండి భక్తులు వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి అధికారి కె.వి గోపాలరావు భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లను పర్యవేక్షించారు. చలరాస్తా సెంటర్ సెంటర్ వేణుగోపాలస్వామి దేవస్థానంలో ఆలయ పాలకమండలి చైర్మన్ ధూళిపాల శ్రీరామచంద్రమూర్తి కార్యనిర్వహణ అధికారి తిక్కిశెట్టి వీర వెంకట మోహన్‌రావు భక్తులకు సులభంగా స్వామి దర్శనం అయ్యేలా ఏర్పాట్లు చేశారు. రాబర్ట్ సన్ పేట రంగనాయక స్వామి దేవస్థానంలో ముక్కోటి ఏకాదశి ఉత్తర ద్వార దర్శనం సందర్భంగా స్వామివారికి విశేషంగా అలంకరించారు. ఆలయ పాలకమండలి చైర్మన్ నల్లారి వెంకటేశ్వరరావు ఇలియాస్ ఎంకులు, ఆలయ కార్య నిర్వహణ అధికారి మాగపాటి సత్య హరిప్రసాద్ భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు. బచ్చుపేట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఆలయ కార్యనిర్వహణాధికారి గోవాడ వెంకటకష్ణారావు, వంశపారంపల్లి ధర్మకర్త ముత్తేవి రవికాంత్ నేతృత్వంలో ఉత్తర ద్వారంలో వెంకటేశ్వర స్వామిని వివిధ ఫల పుష్పాలతో అలంకరించారు. రుస్తుంబాద్ భద్రాద్రి శ్రీ రామాలయంలో ఆలయ ధర్మకర్త చల్లపల్లి రాజా వంశీయులు హేమ ప్రసాద్, కార్యనిర్వహణ అధికారి జె శిరీష పర్యవేక్షణలో భద్రాచలం తలపించేలా ఉత్తర ద్వార దర్శన ఏర్పాట్లు చేశారు. జోడిగుడిలో దేవస్థానంలో పాలక మండలి చైర్మన్ దేవనూరు వీరబాబు, ఆలయ ఈవో మాధవిలత పర్యవేక్షణలో దర్శనం కల్పించారు.

ఘంటసాల : శ్రీకాకుళంలో శ్రీ కాకుళేశ్వర స్వామి (ఆంధ్ర మహావిష్ణువు) స్వామి, అమ్మవార్లకు చల్లపల్లి రాజా కుటుంబం తరపున యార్లగడ్డ శివరామ ప్రసాద్ దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు. హైకోర్టు జడ్జి సుబ్బారావు కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, జనసేన జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను స్వామి వారిని దర్శించుకున్నారు.

మొవ్వ: మొవ్వ మండలంలోని కోసూరు శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో శ్రీ వేణుగోపాల స్వామి దంపతులను దర్శించుకున్నారు.

గుడ్లవల్లేరు : గుడ్లవల్లేరు మండలంలోని డోకిపర్రు శ్రీ భూసమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. మండలంలోని వేమవరం శ్రీ కొండలమ్మ అమ్మవారిని గుడివాడ సీనియర్ సివిల్ జడ్జి ఎస్.వాసుదేవ్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. **చల్లపల్లి :** చల్లపల్లిలో శ్రీగరుడ ఆంజనేయ సహిత శ్రీవెంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు తెల్లవారుజాము నుంచే భక్తులు బారులుతీరారు. పాగోలులోని శ్రీకమలాత్మికా సహిత అచలేశ్వర స్వామివారిని జనసేన ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు సామినేని ఉదయభాను దర్శించుకున్నారు.

అవనిగడ్డ : పులిగడ్డ గ్రామంలోని శ్రీ అలివేలు మంగ, రాజ్యలక్ష్మి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామిని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ దర్శించుకున్నారు.

ఉయ్యూరు : ఉయ్యూరులో వేణుగోపాల స్వామి, మంటాడ వెంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

పరిశ్రమల స్థాపనపై దృష్టి పెట్టాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కంకిపాడు : పరిశ్రమల ఏర్పాటుకు భూ కేటాయింపులు జరిగి అనుమతులు మంజూరు చేసిన యూనిట్ల స్థాపనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం పెనమలూరు నియోజకవర్గంలోని కానూరు 100 అడుగుల రోడ్డులోని అన్నే వారి కళ్యాణ మండపంలో జిల్లాలోని పారిశ్రామికవేత్తలు, అధికారులతో సమావేశం నిర్వహించి పారిశ్రామికవాడల్లో నెలకొన్న సమస్యలపై చర్చించారు. పారిశ్రామికవేత్తలు చెప్పిన సమస్యలను ఆయన ఓపిగ్గా ఆలకించి, పరిష్కరించగలిగిన వాటిని సంబంధిత అధికారులతో మాట్లాడి అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఒక ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల స్థాపనపై ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని పారిశ్రామికవాడలలో మౌలిక వసతులు కల్పించి పలు ప్రభుత్వ రాయితీలను అందించి ప్రోత్సహిస్తోందని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పారిశ్రామికవేత్తలకు ఉన్న సమస్యలను రాతపూర్వకంగా తెలియజేయాలని, తద్వారా వాటిని పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు పంపిస్తామన్నారు. మల్లవల్లి, వీరపనేనిగూడెంలో పారిశ్రామికవాడల్లో అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని పలు పారిశ్రామికవేత్తలు ఈ సందర్భంగా కోరారు. మల్లవల్లి పారిశ్రామికవాడలో

కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ నిర్మాణానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు సూచిస్తూ, వాటి నిర్వహణ బాధ్యతలను ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీ (ఐలా) తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సిబ్బందికి నివాస భవనాలు (క్వార్టర్స్) నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరగా సమీపంలో ప్రభుత్వ భూములను పరిశీలించి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ చెప్పారు. సేల్ డీడ్ అగ్రిమెంట్ పత్రాలు ఉన్నప్పటికీ ఆర్థిక అవసరాల కోసం బ్యాంకులను సమీపిస్తే రుణాలు మంజూరు చేయడంలేదని పలువురు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని లీడ్ బ్యాంక్ మేనేజర్ కు సూచించారు. సమావేశంలో గుడివాడ ఆర్డీవో జి బాలసుబ్రమణ్యం, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ ఆర్ వెంకట్రావు, మల్లవల్లి పారిశ్రామికవాడ ఛైర్మన్ జి రవికుమార్, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

పిహెచ్‌సిలో సహజ ప్రసవాలు

ప్రజాశక్తి-ఉయ్యూరు : చినఓగిరాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు ఇద్దరు గర్భిణులకు మంగళవారం సహజ కాన్పులు విజయవతంగా చేశారు. అప్పరబోయిన జ్యోతి, లక్కోజు గాయత్రి సోమవారం నొప్పులతో ఆరోగ్య కేంద్రానికి వచ్చారు. వారికి సిజేరియన్ వద్దని, సహజకాన్పు చేస్తామని ధైర్యం చెప్పి వైద్యులు కాన్పు చేశారు. తల్లులు, వారికి జన్మించిన చిన్నారులు క్షేమంగా ఉన్నారని వైద్యులు ఎన్. తేజస్విని, బి. ఇందిరావతి తెలిపారు. ప్రభుత్వ వైద్యశాలల్లో సహజకాన్పులకు ప్రాధాన్యత నిస్తున్నామని, ట్యూబెక్టమి, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు దిగ్విజయంగా చేస్తున్నామని తెలిపారు. స్టాఫ్ నర్సు జి.వీరమ్మ, శివపార్వతి, నాగ దుర్గ, కుమారి, సుహాసిని సహాయం చేశారని తెలిపారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-చల్లపల్లి : మండల పరిధిలోని రామానగరంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన కుటుంబానికి రావెళ్ల కృష్ణసేవాసమితి ఛైర్మన్ రావెళ్ల ఉదయ్ కుమార్ బాసటగా నిలిచారు. డీసీ ఛైర్మన్ నిడమానూరి దిలీప్ కుమార్ చేతుల మీదుగా రూ.5 వేల ఆర్థిక సాయం మంగళవారం అందజేశారు. వివేకానంద ఛారిటబుల్ ట్రస్ట్ పురిటిగడ్డకు చెందిన కొండూరు సురేష్ కుమార్ పురిటిగడ్డలో ఇటీవల మరణించిన కాకి మహేష్ కుటుంబానికి నిత్యావసర సరుకులు, ఆర్థిక సాయం అందజేశారు. మహేష్ కుమార్తెల చదువుల అనంతరం ఉపాధి కల్పిస్తామని భరోసా ఇచ్చారు.

దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండలం శ్రీకాకుళం గ్రామంలో ఎస్ఎస్ ఛారిటబుల్ ట్రస్ట్ (మేడూరు) ఆధ్వర్యంలో మంగళవారం సేవా కార్యక్రమం నిర్వహించారు. శీతాకాలాన్ని పురస్కరించుకుని 60 మంది నిరుపేద ఎస్సీ, ఇతర కుటుంబాలకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం ఎమ్‌పిటిసి తాడికొండ చిన్నా మాట్లాడుతూ.. శీలం రాజా సారథ్యంలో ట్రస్ట్ అందిస్తున్న మానవీయ సేవలు ఎంతో అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నాగిని, ఉప సర్పంచ్ శీలం శ్రీనివాస్, జనసేన నాయకులు కొండవీటి నాని, కోటి, వినయ్, వీరబాబు తదితరులు పాల్గొని పేదలకు అండగా నిలిచారు.

మత్స్యకారులకు సర్టిఫికెట్లు అందజేత

ప్రజాశక్తి- అవనిగడ్డ

చేపల వేట సాగించుకునేందుకు ఫైబర్ బోట్లు కొనుగోలు చేసిన అవనిగడ్డ మండల పరిధిలోని పులిగడ్డ 12 మంది, నాగాయలంక మండల పరిధిలోని నాచుగుంట గ్రామానికి చెందిన 25 మంది మత్స్యకారులకు రిజిస్ట్రేషన్ చేసి సర్టిఫికెట్లు అందజేశారు. మంగళవారం ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ కార్యాలయం వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, అవనిగడ్డ మత్స్యశాఖ సహాయ సంచాలకులు ఆర్.ప్రతిభ, మత్స్య శాఖ అభివృద్ధి అధికారి వాసుపల్లి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన

ప్రజాశక్తి-మొవ్వ : కూచిపూడి హెరిటేజ్ ఆర్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో సంగీత విద్వన్ మణి బొక్క కుమారస్వామి జ్ఞాపకార్థం మంగళవారం నిర్వహించిన 51వ కూచిపూడి నాట్య పతాక ఉత్సవంలో ప్రదర్శించిన నాట్యాంశాలుతో కూచిపూడి పులకరించింది. ఉభయ తెలుగు రాష్ట్రాల నాట్య గురువులతో పాటు ప్రవాస భారతీయురాలు (కెనడా) తమ శిష్యులతో కూచిపూడి శ్రీ సిద్ధేంద్ర యోగి కళావేదికపై ప్రదర్శించిన పలు నాట్యాంశాలు రసజ్ఞులైన ప్రేక్షకులను అలరింపజేశాయి. హంసధ్వని కూచిపూడి నృత్యాలయ (విజయవాడ) వ్యవస్థాపకులు సిహెచ్ అజయ్ కుమార్ శిష్య బృందం, శ్రీ స్వరలయ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ (హైదరాబాద్) డైరెక్టర్ డాక్టర్ సౌజన్య రాజన్ శిష్యులు, త్రైలోక్య ఆర్ట్స్ అసోసియేషన్ (హైదరాబాద్) వ్యవస్థాపకురాలు ఇందిరా పరాశరం శిష్య బృందం, సాయినృత్య తరంగిణి (హైదరాబాద్) కేఎస్ రాజేశ్వరి(శ్రీధర్ శిష్యులు, కూచిపూడి నత్యాలయ ఫౌండేషన్ (కెనడా) సుధా కామేశ్వరి శిష్య బృందం, పావని నరేంద్ర కళాక్షేత్రడాన్స్ అకాడమీ (విజయవాడ) పావని నరేంద్ర శిష్యులు ప్రదర్శించారు. తొలుత నాట్య నిష్ణాతులు కేంద్ర సాంఘిక నాటక అకాడమీ అవార్డు గ్రహీతలు, కళా రత్న లైన డాక్టర్ పసుమర్తి రామలింగ శాస్త్రి, డాక్టర్ వేదాంతం రాధేశ్యాం, డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి, యక్షగాన కంఠీరవ డాక్టర్ పసుమర్తి శేషుబాబు, బిస్మిల్లా ఖాన్ యువ పురస్కారం అవార్డు గ్రహీతలు డాక్టర్ చింతా రవిబాలకృష్ణ, డాక్టర్ ఏలేశ్వరపు శ్రీనివాసులు, పసుమర్తి మృత్యుంజయ శర్మలతోపాటు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి తరలివచ్చిన నాట్యాచార్యులు, వారి శిష్యులు సమక్షంలో కూచిపూడి నాట్య పతాక స్థూపానికి ప్రత్యేక పూజలు నిర్వహించి నాట్య ప్రదర్శనతో కళానీరాజనాలు అర్పించారు.

నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు : ఎస్పి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : నూతన సంవత్సర వేడుకల పేరుతో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు హెచ్చరించారు. 2026 నూతన సంవత్సర వేడుకల సందర్భంగా జిల్లాలో శాంతి భద్రతలకు భంగం కలిగించకుండా, నిబంధనలకు లోబడే వేడుకలు జరుపుకోవాలని సూచించారు. నూతన సంవత్సర వేడుకలలో పాల్గొనేవారు పోలీసు వారి నిబంధనలు పాటిస్తూ కుటుంబ సభ్యులతో సంతోషంగా జరుపుకోవాలన్నారు. చట్టవిరుద్ధమైన కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలందరూ నూతన సంవత్సర వేడుకలను బాధ్యతాయుతంగా, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి - గుడివాడ : పేదలకు మంచి చేయడంలో ఎప్పుడు టిడిపినే నెంబర్ వన్‌గా ఉంటుందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. మంగళవారం స్థానిక ఏలూరు రోడ్డులోని ప్రజావేదిక కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని 31 మంది లబ్ధిదారులకు రూ.17 లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావుతో కలసి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళీ, టిడిపి నాయకులు పంద్రాజు సాంబయ్య, చేకూరు జగన్మోహన్‌రావు, జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

అప్పలరాజు విడుదల కోరుతూ ధర్నా

ప్రజాశక్తి - గుడివాడ : ఏపి రైతు సంఘం అనకాపల్లి జిల్లా కార్యదర్శి అప్పలరాజుపై బనాయించిన పీడీ యాక్టును తక్షణమే ఉపసంహరించి విడుదల చేయాలని సిపిఎం గుడివాడ కార్యదర్శి ఆర్.సి.పి.రెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పేరుతో వేలాది ఎకరాల పంట భూములను బలవంతంగా సేకరిస్తూ, ఇదేమని అడిగిన వారిపై కేసులు పెడుతోందన్నారు. మాదకద్రవ్యాలను విపరీతంగా సరఫరా చేస్తున్నవారు, హత్యలు, అత్యాచారాలు, చేసేవారు, సంఘ విద్రోహశక్తులపై పెట్టాల్సిన పీడీ యాక్టు ప్రజల తరపున ఉద్యమించే నాయకులపై ప్రయోగించటం దుర్మార్గమన్నారు. అప్పలరాజును విడుదల చేసే వరకు ఉద్యమం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రేపాని కొండ, ఐద్వా కార్యదర్శి రజని మహిళా నాయకులు ఝాన్సీ, ప్రజా సంఘాల నాయకులు ఎం లక్ష్మణరావు, ఎల్ సురేంద్ర, వై కోటేశ్వరరావు, ఏ విజయ్ కుమార్, ఎస్ శ్రీనివాస్, నారాయణ, వెంకట రమణ, ఏ వెంకటేశ్వరరావు, అజీద్ తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి పెద్ద పేట : టిడిపి

ప్రజాశక్తి-అవనిగడ్డ : రాష్ట్ర ప్రభుత్వం పేదల అభ్యున్నతికి పెద్దపీట వేస్తోందని టిడిపి జిల్లా అధ్యక్షులు వీరంకి గురుమూర్తి తెలిపారు. మంగళవారం అవనిగడ్డ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఇటీవల జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఉత్తమ కార్యకర్తలను ఘనంగా సత్కరించి వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గురుమూర్తి మాట్లాడుతూ గత ఐదేళ్లలో విధ్వంసమైన రాష్ట్రాన్ని గాడిన పెట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుస్తూనే విదేశీ పెట్టుబడులతో పరిశ్రమలు ఏర్పాటు చేయించి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని తెలిపారు. ఏఎంసీ ఛైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, కోడూరు, మోపిదేవి మండల పార్టీ అధ్యక్షులు బండే. శ్రీనివాసరావు, నడకుదుటి జనార్దన్ రావు, బోలెమ్ నాగమణి, లకరం నాగాంజనేయులు, రావి రత్నగిరి, కొల్లూరి ఇమ్మానుయేలు, బండే. కనకదుర్గ, విశ్వనాథపల్లి పాప, మోర్ల జయలక్ష్మి, పైడి పాముల కష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

సెమిస్టర్ ఫలితాల్లో 'శ్రీజ్యోతి' విద్యార్థులకు ర్యాంకులు

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఎస్బీ టెట్ అక్టోబర్‌లో నిర్వహించిన సెమిస్టర్ పరీక్షల్లో కలవపాముల శ్రీజ్యోతి పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. 3, 5వ సెమిస్టర్ పరీక్షల్లో అన్ని ఇంజనీరింగ్ విభాగాల విద్యార్థులు విశేష ప్రతిభ కనపరచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ జన్ను శివకుమార్ మంగళవారం తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నిగ్ బ్రాంచ్, క్లౌడ్ కంప్యూటింగ్ అండ్ బిగ్ డేటా, కంప్యూటర్ ఇంజనీరింగ్, మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ లో పలువురు విద్యార్థులు 98 శాతం మార్కులు, తృతీయ సంవత్సరం కంప్యూటర్ ఇంజనీరింగ్‌లో కెఎస్ వెంకట హర్ష 98.33 శాతం, ఎం.దివ్యశ్రీ 98.22 శాతం, వై.తేజస్విని 98 శాతం మార్కులతో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. విద్యార్థులను కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు అభినందించారు.

ఐదు దినాలు అమలు చేయాలని ధర్నా

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : ప్రభుత్వ ఉన్నతాధి కారులు మరింత ఆలస్యం చేయకుండా 5రోజుల పని దినాలనే అమలు చేయాలని యూ ఎఫ్‌బీయూ, ఏఎస్‌బీ ఈఏ సెక్రటరీ సిహెచ్.అభయాంజనేయస్వామి కోరారు. ఐదు రోజుల బ్యాంకింగ్ సాధన కోసం మంగళవారం ఆయన ఆధ్వర్యంలో బ్యాంకు ఉద్యోగులు ధర్నా చేపట్టారు. తమ 12వ నేతన ఒప్పందంలో 5రోజుల డిమాండ్ అమలు చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఈ డిమాండ్‌పై జీవోలో సంతకం చేసి కూడా ఇంకా ఆచరణలో ప్రభుత్వం పెట్టకపోవడాన్ని తాము నిరసిస్తూ ఆందోళన చేపట్టినట్లు పేర్కొన్నారు. వారానికి 5రోజులు గాక బ్యాంకులను (శనివారం, ఆదివారం) మినహాయించి పని విధానం వెంటనే అమలు చేయాలన్నారు. సంఘ నేతలు రవికాంత్, వినత, శ్రీనివాసు, రాజం, శ్రవణ్ కుమార్, సుప్రియ, శ్రీదేవి, ఇతర నాయకులు, న్యాయ ఉద్యోగులు పాల్గొన్నారు.

చేనేత మహిళలకు వృత్తి నైపుణ్య శిక్షణ

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల గ్రామంలో శ్రీ జలధీశ్వర ప్రొడ్యూసర్ కంపెనీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ 'సమర్థ' పథకం కింద 20 మంది మహిళా చేనేత కార్మికులకు వృత్తి నైపుణ్యాభివృద్ధి శిక్షణ మంగళవారం ప్రారంభమైంది. విజయవాడ చేనేత సేవా కేంద్రం అసిస్టెంట్ డైరెక్టర్ జ్ఞాన శేఖర్ జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ శిక్షణ కాలంలో 45 రోజులపాటు ప్రతిరోజూ ఉదయం 10 నుండి 5 గంటల వరకు శిక్షణ అందించనున్నారు. ఈ శిక్షణలో పాల్గొనే ప్రతి కార్మికునికి రోజుకు రూ.300ల చొప్పున ప్రభుత్వం స్టైఫండ్ అందిస్తుంది. అర్హులైన కార్మికులు 'ముద్ర' పథకం ద్వారా రూ.50 వేల నుండి రూ.లక్ష వరకు రుణాలు పొందవచ్చని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అండె జగదీష్, అభివృద్ధి అధికారి రామయ్య, సూపరింటెండెంట్ డిల్లీ బాబు, మాస్టర్ ట్రైనర్లు మరియు శిక్షణ పొందే మహిళా కార్మికులు పాల్గొన్నారు.

'15 ఏళ్ల సిఎం చంద్రబాబు' పుస్తకాన్ని ఆవిష్కరించిన ఎంపి

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : శ్రీ నగరాల సంఘం ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాయన శేఖర్ బాబు రచించిన ఆంధ్రప్రదేశ్ 15 ఏళ్ల ముఖ్యమంత్రిగా రికార్డు సృష్టించిన నారా చంద్రబాబు నాయుడు పుస్తకాన్ని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) మంగళవారం ఆవిష్కరించారు. చిట్టినగర్ సెంటర్ నగరాలు సీతారామస్వామి, శ్రీ మహాలక్ష్మీ అమ్మవార్ల దేవస్థానం కళ్యాణమండపంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర దూదేకుల కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా, జనసేన విజయవాడ పార్లమెంట్ సమన్వయకర్త అమ్మిశెట్టి వాసుతో కలిసి ఎంపి కేశినేని ఈ పుస్తకాన్ని ఆవిష్కరించారు. రచయిత భాయన శేఖర్ బాబుకు అభినందనలు తెలిపి సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీ నగరాల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వి.రావు, నగరాలు సీతారామస్వామి, శ్రీ మహాలక్ష్మీ అమ్మవార్ల దేవస్థానం ప్రధాన కార్యదర్శి మరుపిళ్ల హనుమంతురావు, ట్రేజరర్ పిళ్లా శ్రీనివాస్, నగరాల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోతిన వెంకటేశ్వరరావు, టిడిపి సీనియర్ నాయకులు కోగంటి రామారావు, నగరాల కార్పొరేషన్ డైరెక్టర్ సుఖాసి కిరణ్, కార్పొరేటర్ మరుపిళ్ల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

కొండపల్లి విద్యార్థి ల కోమలికకు బహుమతి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లిలోని జడ్‌పి బాలికోన్నత పాఠశాల ప్లస్ 10 వ తరగతి విద్యార్థిని ఎన్.కోమలిక ఈనెల 27న తిరుపతిలో జరిగిన రాష్ట్ర స్థాయి కౌశల్ కాంపిటీషన్స్‌లో తతీయ బహుమతి గెలుచుకుంది. ఆమెకు మంత్రి సత్య కుమార్ యాదవ్ బహుమతిని ప్రదానం చేశారు. నో యువర్ ఆంధ్రప్రదేశ్ టూ వర్స్ సైంటిఫిక్ హేరిటేజ్ అనే అంశానికి సంబంధించి రీల్‌ను ప్రదర్శించి రాష్ట స్థాయిలో 3వ బహుమతిని పొందింది. కోమలికకు గైడ్‌గా భౌతిక శాస్త్ర ఉపాధ్యాయిని బి. ప్రవీణ ఉన్నారు. పాఠశాల హెచ్‌ఎం డిహెచ్ హేమలత వారిని అభినందించారు.

యుటిఎఫ్ డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : యుటి ఎఫ్ జిల్లా శాఖ 2026 డైరీని డిఇఒ ఎల్.చంద్రకళ మంగళవారం ఆవిష్కరించారు. నగరంలోని విద్యా శాఖ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే శ్రీనివాసరావు, ఏ సుందరయ్య, గౌరవాధ్యక్షుడు మహేశ్వర వెంకటేశ్వరరావు, జిల్లా సహాధ్యక్షులు ఎం కష్ణయ్య, కోశాధికారి కే గంగరాజు, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఏఏ అనంత కుమార్, జిల్లా కార్యదర్శి బి రమణయ్య, పి రామారావు ఆడిట్ కమిటీ సభ్యులు ఏ.భరత్, మండల నాయకులు ఎస్పిఆర్ఎస్ దేవ్, డాక్టర్ ఎం శ్రీనివాసరావు, పూర్ణచంద్రరావు, ఉన్నం ప్రసాదరావు,స్వామి రెడ్డి రంగనాథ్ పాల్గొన్నారు.

మంచినీటి పైప్‌లైన్‌కు రూ.16.35 లక్షలు మంజూరు

పనులను ప్రారంభించిన కార్పొరేటర్ సత్యబాబు

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : 50 డివిజన్లో మంచినీరు కలుషితమవుతోందని పలుమార్లు విజయవాడ కౌన్సిల్ దృష్టికి తీవడంతోపాటు మున్సిపల్ కమిషనర్‌కు ప్రజలు ఫిర్యాదు చేయడంతో విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర డివిజన్లో కొత్త వాటర్ పైప్లైన్ ఏర్పాటుకు రూ.16. 35 లక్షల నిధులను మంజూరు చేసినట్లు ఆ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు తెలిపారు. డివిజన్‌లోని దాసాంజనేయ వీధి అప్పలస్వామి వీధి లో కొత్త వాటర్ పైప్లైన్లు ఏర్పాటుకు పనులను ఆయన మంగళవారం ప్రారంభించారు. 35 ఏళ్ల క్రితం వేసిన పాత పైప్లైన్ల స్థానంలో హెచ్డిఎఫ్సి క్వార్టర్ పైప్ లైన్లు కొత్తవి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అబ్దుల్ ఖాదర్ వలీ టీఎస్పీ స్ట్రీట్ మేకల వారి వీధి, జమాల్ విధి ప్రాంతాల్లో కొత్త పైప్ లైన్లు ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. గొల్లపాలెం గట్టు మెయిన్ రోడ్ లో హెచ్డిఎఫ్సి పైప్ లైన్లు వేయాలన్నారు. వీటిని కూడా త్వరగా నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈ రాజేష్, ఇమ్యూనిటీ సెక్రెటరీ అశోక్, శానిటరీ సెక్రెటరీస్ ఆలీ ఎస్.కె సురేష్ తదితరులు పాల్గొన్నారు.

తిరువూరు నగర పంచాయతీ బడ్జెట్ ఆమోదం

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు నగర పంచాయతీ బడ్జెట్ సమావేశం చైర్ పర్సన్ కొలికపోగు నిర్మల అద్యక్షతన కౌన్సిల్ సమావేశం మంగళవారం జరిగింది. 2025–26 ఆర్థిక సంవత్సరంలో సవరించిన అంచనా బడ్జెట్ రూ.12.28 కోట్లు, 2026–27లో రూ.12.58 కోట్ల అంచనా బడ్జెట్‌ను సమావేశం ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. ఆదాయం పెంపునకు పెద్దపెద్ద భవనాలు, కాంప్లెక్స్‌లపై దష్టి పెట్టాలని ప్రతి పక్ష కాన్సిలర్ పి.శ్రీనివాసరావు, అదికార పార్టీ కౌన్సిలర్ సురేంద్ర సూచించారు. పట్టణంలో మరుగుదొడ్ల నిర్మాణానికి బడ్జెట్ లో 70 శాతం నిధులు కేటాయిస్తున్నా ఆచరణలో వాటి నిర్మాణం జరగడంలేదన్నారు. వివిధ ప్రాంతాల నుండి పట్టణానికి వచ్చే ప్రజలు బహిరంగ మరుగుదొడ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సభ్యులు అవేదన వ్యక్తం చేశారు. మరుగుదొడ్ల నిర్మాణానికి అధికారులు కషి చేయాలని, కుక్కలు, కోతుల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో కమిషనర్ మనోజ్, ఇంజనీరింగ్ అధాకారి లోకేష్ దత్తు, శానిటేషన్ ఇన్ స్పెక్టర్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ముక్కోటి ఏకాదశి వేడుకలు

ప్రజాశక్తి- విజయవాడ సిటీ : చిట్టినగర్లోని శ్రీ పద్మావతి గోదాదేవి సమేత గరుడాచల స్థిత వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో మంగళవారం ముక్కోటి ఏకాదశి వేడుకలు జరిగాయి. ఉత్తర ద్వారం ద్వారా వేలాది మందికి స్వామి వారు వజ్ర కవచ అలంకారంలో దర్శనమిచ్చారు. స్వామివారికి విశేష అలంకారాది కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు రత్నమాచార్యుల

స్వామి బందం నిర్వహించింది. ఆలయ కమిటీ ప్రతినిధులు మరుపిళ్ల హనుమంతరావు, పిళ్ల శ్రీనివాసరావు పర్యవేక్షణలో పోతిన ధర్మారావు, సూర్యకుమారి, కామాదుల నరసింహారావు, పొట్లూరి రాజా, పోతిన సాంబశివ రావు, మజ్జి శ్రీనివాసరావు తదితరులు ఉత్సవాలను పర్యవేక్షించారు.



ఐదుగురికి ఎల్‌ఒసిలు అందజేత

ప్రజాశక్తి- విజయవాడ సిటీ : మైలవరం నియోజకవర్గ పరిధిలోని ఐదుగురు లబ్ధిదారులకు మంజూరైన రూ.11.40 లక్షల లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్.ఓ.సి)లను ఎమ్మెల్యే వసంత వెంకట కష్ణప్రసాదు మంగళవారం అందజేశారు. గొల్లపూడిలోని శాసనసభ్యుని కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. మైలవరంకు చెందిన షేక్ మహమ్మద్‌కు రూ.2 లక్షలు, సైదం ఆగ్నేసమ్మకు రూ.1.40 లక్షలు, జి.కొండూరు మండలం కవులూరుకు చెందిన కాండ్రు కోటేశ్వరరావుకు రూ.2.99 లక్షలు, వెలగలేరుకు చెందిన కొండేటి రామకష్ణకు రూ.3 లక్షలు, ఇబ్రహీంపట్నం మండలం కేతనకొండకు చెందిన మొగులూరు సుబ్బారావుకు రూ.2 లక్షలు సిఎం సహాయ నిధి నుండి నిధులు మంజూరయ్యాయి.

రైల్వేలైన్, ఒఆర్‌ఆర్‌కు 2013 చట్ట ప్రకారం భూ సేకరణ చేపట్టాలి : సిపిఎం

ప్రజాశక్తి - వీరులపాడు : ఎర్రుపాలెం – అమరావతి రైల్వే లైన్, అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు కింద భూములు పోయే రైతులకు 2013 భూసేకరణ చట్ట ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోట కళ్యాణ్ డిమాండ్ చేశారు. సిపిఎం వీరులపాడు మండల కమిటీ సమావేశం అద్దంకి స్వామి అధ్యక్షతన స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో కళ్యాణ్ మాట్లాడుతూ రైల్వే జోన్ పేరుతో అమరావతి ఎర్రుపాలెం రైల్వే లైన్, అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు కింద వీరులపాడు మండలంలో గూడెంమాధవరం పెద్దాపురం చెన్నారావు పాలెం, తిమ్మాపురం, రంగాపురం నరసింహారావు పాలెం, జగన్నాథపురం, పోన్నవరం గ్రామ రెవెన్యూ పరిధిలో సుమారు వందల ఎకరాలు భూములు తీసుకోవాలని ప్రభుత్వం ప్రతిపాదనవలు పంపిందన్నారు. భూమిని కోల్పోయే రైతులకు 2013 భూ సేకరణ చట్ట ప్రకారం నష్టపరిహారం ఇచ్చిన తర్వాతే రైల్వే జోన్, ఓ.ఆర్.ఆర్ పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. అలాగే కూడలి దాములూరు మధ్య కట్టలేరు పైన బ్రిడ్జి, రోడ్డు నిర్మించాలని, వరదలకు కొట్టుకుపోయిన రోడ్లను మరమ్మతులు చేయాలని, వరద బాధిత కౌలు రైతులను ఆదుకోవాలని కోరారు. సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి చాట్ల రవి తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - గంపలగూడెం: మండలంలోని కొనిజర్ల గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు బొల్లా కరుణాకర్ రావు తన అనుయాయులతో మంగళవారం టిడిపిలో చేరారు. తోట మూలలోని ఓ కళ్యాణమండపంలో ఆయనకు టిడిపి మండల నాయకులు పార్టీ కండువా కప్పారు. సీనియర్ నాయకులు చెరుకూరి రాజేశ్వరరావు, దేవ భక్తిని సీతారాం ప్రసాద్, రేగళ్ల వీరారెడ్డి, ఏఎంసీ చైర్మన్ రేగళ్ల లక్ష్మీ అనిత, గంపలగూడెం సర్పంచ్ కోట పుల్లమ్మ, పార్టీ మండల అధ్యక్షుడు మానికొండ రామకష్ణ పాల్గొన్నారు.

గంపలగూడెం స్టేషన్ తనిఖీ

ప్రజాశక్తి - గంపలగూడెం: పోలీస్‌స్టేషన్‌కు సమస్యలపై వచ్చే ప్రజలకు సేవలు అందించడమే కీలకమని ఎన్టీఆర్ జిల్లా రూరల్ డిసిపి బి.లక్ష్మీనారాయణ అన్నారు. వార్షిక తనిఖీలో భాగంగా ఆయన మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా పలు రికార్డులు తనిఖీ చేసి సిబ్బంది పనితీరును తెలుసుకున్నారు. పనితీరుపై సంతప్తి వ్యక్తం చేశారు. స్టేషన్ పరమైన వివిధ సమస్యలపై ఎస్సై అనిల్ కుమార్‌తో పాటు సిబ్బందిని ఆరా తీశారు.



దుర్గమ్మను దర్శించుకున్న రష్యా దౌత్యవేత్త

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : రష్యా దౌత్యవేత్త, ఐసిఎస్‌టిఐ మాస్కో చీఫ్ ఎక్స్‌పర్ట్ లియాగుట్ల జయరాములు మంగళవారం విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ మర్యాదలతో వేద పండితులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. లోకకళ్యాణం, భారత్–రష్యా మధ్య సుహద్భావ సంబంధాలు మరింత బలోపేతం కావాలని ప్రార్థించారు. ఆలయ అర్చకులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేసి, వేదాశీర్వచనం గావించారు.

విద్యార్థులకు తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి - గంపలగూడెం : మండలంలోని తోటమూలకు చెందిన ఓ ప్రైవేట్ పాఠశాల బస్సు అదుపుతప్పి విద్యుత్ స్తంభానికి సపోర్టుగా ఉన్న మరో స్తంభాన్ని ఢీకొట్టింది. దీంతో ఆ స్తంభం మూడు ముక్కలైంది. విద్యుత్ సరఫరా జరిగే

స్తంభం కానందున విద్యార్థులకు ప్రమాదం తప్పిందని స్థానికులు వ్యాఖ్యానించారు. చల్లగుండ్ల వారిపాలెం ప్రధాన రహదారిపై ఈ సంఘటన జరిగింది.

జిఎస్‌టి అప్పిలేట్ ట్రిబ్యునల్ జ్యుడీషియల్ సభ్యునిగా భాస్కర్ రెడ్డి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రముఖ సీనియర్ అడ్వకేట్ భాస్కర్ రెడ్డి వేమిరెడ్డి రాష్ట్ర జీఎస్‌టీ అప్పిలేట్ ట్రిబ్యునల్ జ్యుడీషియల్ సభ్యునిగా నియమితులయ్యారు. విజయవాడలోని స్టేట్ బెంచ్ జీఎస్‌టీ అప్పిలేట్ ట్రిబ్యునల్‌లో జనవరి 21న ఆయన బాధ్యతలు స్వీకరించనున్నారు. భాస్కర్ రెడ్డి వేమిరెడ్డికి ప్రత్యక్ష, పరోక్ష పన్నుల విధానంలో దాదాపు నాలుగు దశాబ్దాల న్యాయపరమైన అనుభవం ఉంది. ఆయన 1987లో న్యాయవాద వత్తిని ప్రారంభించారు. అప్పటి నుండి ఎపి, తెలంగాణ హైకోర్టులతోపాటు వివిధ చట్టబద్ధమైన ట్రిబ్యునళ్లలో ప్రాక్టీస్ కొనసాగిస్తున్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.